# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Estd:2023

RNI. NO.: TELTEL/2023/85598

www.sooryasena.com

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

| శనివారం SATURDAY | 17.10.2026 | నల్గొండ NALGONDA | సంపుటి (Volume): 4 సంచిక (Issue) : 42 | పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- | ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah |
|---|---|---|---|---|---|







## బంగ్లాదేశ్ తరహాలో

# పాలన మార్పునకు కాంగ్రెస్ కుట్ర..

## రాహుల్‌పై రాజ్‌నాథ్ సంచలన ఆరోపణలు

- ప్రజాస్వామ్యం పేరుతో దేశంలో అరాచకం సృష్టించాలని చూస్తోందని విమర్శ
- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలపై రక్షణ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు
- అధికారం కోసమే రాజ్యాంగ సంస్థలను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపణ
- ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు

**న్యూఢిల్లీ, అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** బంగ్లాదేశ్‌లో జరిగిన తరహాలో భారత్‌లోనూ పాలన మార్పునకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే పేరుతో దేశంలో అరాచకాన్ని సృష్టించేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడమే వారి లక్ష్యమని విమర్శించారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఇటీవలి పరిణామాలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని రాజ్‌నాథ్ అన్నారు. యువత శక్తిని దేశ అభివృద్ధికి వినియోగించకుండా, రాజకీయ అస్థిరత సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ తరహాలో పాలన మార్పు తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు బహిరంగంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వారి వ్యాఖ్యలను బట్టి ప్రజాస్వామ్య సంస్థలను బలహీన పర చడమే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. ఎన్నికల సంఘం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నామని కాంగ్రెస్ చెబుతున్నా.. అసలు లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడమేనని రాజ్‌నాథ్ ఆరోపించారు. 'పాలన మార్పు' వంటి పదాలను ఉపయోగించడం వెనుక ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రాజకీయ స్వార్థం కోసం దేశ ప్రయోజనాలను



పక్కనపెడితే ప్రజాస్వామ్య చర్చలు వాస్తవాల ఆధారంగా కాకుండా మొండివైఖరి, దుష్ప్రచారానికి వేదికగా మారతా యని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యం పేరుతో అరాచకాన్ని సృష్టించడా నికి, రాజ్యాంగ సంస్థలపై దాడులకు, దేశాభివృద్ధికి ఆటంకం కలిగించ డానికి ఎవరికీ హక్కు లేదని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతలను కాపాడుకోవాలని, రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బతీయకూడదని సూచించారు. ప్రజల తీర్పును గౌరవించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతు న్నామనే పేరుతో రాజకీయ గందరగోళం సృష్టించడం మానుకోవాలని రాహుల్‌కు హితవు పలికారు.

---

## సింగరేణి స్కామ్‌పై కేటీఆర్ సవాల్..

# రేవంత్‌కు డైరెక్ట్ ఛాలెంజ్

- సింగరేణి వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్
- విదేశీ బొగ్గు కొనుగోళ్లలో కమిషన్ల దందా ఉందని ఆరోపణ
- రేవంత్‌ను 'ఈఎంఐ ముఖ్యమంత్రి' అంటూ కేటీఆర్ విమర్శలు
- నీటి ఎద్దడికి ప్రభుత్వమే కారణమంటూ ధ్వజం

**హైదరాబాద్, అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** నర్సంపేట నియోజకవర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అక్రమాలు, కుంభకోణాలపై తాము నిలదీస్తే రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మీడియా ముందు ఆరోపణలు చేయడం కాదని, దమ్ముంటే సింగరేణి కుంభకోణాలు , ప్రతిపాదిత విదేశీ బొగ్గు కొనుగోళ్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ విసిరారు. కేవలం బొగ్గు అంశమే కాకుండా, సీఎం రేవంత్ రెడ్డి బామ్మర్ది సింగరేణిలో కొల్లగొట్టిన రూ. 10 వేల కోట్ల కుంభకోణంతో పాటు సోలార్ పవర్ స్కామ్‌పై కూడా సమగ్ర న్యాయ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో 70 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న సింగరేణిని పక్కన పెట్టి, విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవడానికి రేవంత్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని కేటీఆర్ ఆరోపిం చారు. స్థానికంగా టన్ను బొగ్గు రూ. 3,800కి దొరికితే, ఆస్ట్రేలియా తదితర విదేశాల నుంచి కొనుగోలు చేస్తే రూ. 10 వేల నుంచి రూ. 12 వేల వరకు ధర పడుతుందని, అక్కడ వచ్చే కమీషన్ల కోసమే ఈ విదేశీ కొనుగోళ్ల డ్రామా



ఆడుతున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ హయాంలో సింగరేణి అండతోనే రాష్ట్రంలో 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమైందని, కానీ నేడు రేవంత్ రెడ్డి ఆ సంస్థను బదనామ్ చేస్తూ సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

---

# నన్ను ఉరి తీయండి : అభిజిత్ దీప్కే

**న్యూఢిల్లీ, అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై నిరసనగా, అలాగే తమ పార్టీ నేతల అరెస్టులను ఖండిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన తిరంగా యాత్ర ఉద్రిక్తతలకు దారితీసింది. యాత్రను నిర్వహించేందుకు వీల్లేదంటూ ఢిల్లీ పోలీసులు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు నోటీసులు జారీ చేయడం కలకలం రేపింది. అల్లర్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో 15 నుంచి 20 మంది ఢిల్లీ పోలీసులు న్యూఢిల్లీలోని అభిజిత్ దీప్కే నివాసానికి చేరుకుని నోటీసులు అందజేశారు. దీనిపై దీప్కే తీవ్రంగా మండిపడ్డారు. 'సోషల్ మీడియాలో నేను రెచ్చగొట్టేలా, అల్లర్లు సృష్టించేలా ఒక్క ఆధారం, ఒక్క వీడియో ఉందా? ఏంటి ఈ నోటీసులు? ఓ తెల్ల కాగితం మీద మీకు ఏది నచ్చితే అది రాసుకొచ్చి నాకిస్తే సరిపోతుందా? ఆ ఆధారం ఉంటే నన్ను ఉరితీయండి' అంటూ పోలీసులకు ఆయన సవాల్ విసిరారు. మరోవైపు, కన్నాట్ ప్లేస్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమల్లో ఉందని, అనుమతి లేని గుంపులుగా చేరడం, ర్యాలీలు చేయడం నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని పోలీసులు స్పష్టం చేశారు. జాతీయ జెండాను గౌరవించాలని, అయితే నిబంధనలు మీరితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా శుక్రవారం సెంట్రల్



పార్క్ వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. అయితే, చారిత్రాత్మక జంతర్ మంతర్‌ను నిరసన స్థలాల జాబితా నుంచి సుప్రీంకోర్టు తొలగించిన మరుసటి రోజే (అక్టోబర్ 13న) జాతీయ జెండాతో అక్కడికి ప్రవేశించిన సీజేపీ సభ్యులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు.

---

# తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ..

## సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ

- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి-
అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరిం గ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్



ప్రతినిధుల ను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

---

# ఎస్ఐఆర్‌తో ఓటు హక్కు తొలగించే ప్రయత్నం: మంత్రి పొన్నం



**హైదరాబాద్, అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** నగరంలోని గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓటు హక్కును తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పట్టభద్రులు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జంట నగరాల పరిధిలోని పట్టభద్రులు ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ముందుకు రావాలని సూచించారు. ఓటు నమోదు ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని.. ఎస్ఐఆర్ ద్వారా జరుగుతున్నా యని తాము ఆరోపిస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై అవగాహన కల్పించేందుకు పార్టీ నాయకులు.. కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. హైదరాబాద్ పరిధిలోని 15 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియతో పాటు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి సామా రామ్మోహన్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

---

# అవును, ప్రభుత్వాన్ని మార్చడమే మా లక్ష్యం

## ప్రశాంత్ భూషణ్ సంచలన వ్యాఖ్యలు

- నిరసనకారుల అసలు ఎజెండా బట్టబయలైందన్న రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్- రాహుల్ గాంధీ అరాచకాన్ని వ్యాప్తి చేయొద్దని హెచ్చరిక- బంగ్లాదేశ్ ఆందోళనలే స్ఫూర్తి అన్న నిరసనకారుల వీడియోతో బీజేపీ ఎదురుదాడి- సీఈసీ నిరసనలు కేవలం ముసుగు మాత్రమేనని, అసలు లక్ష్యం వేరని ఆరోపణ

**న్యూఢిల్లీ, అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కి వ్యతిరేకంగా సాగుతున్న నిరసనల వెనుక అసలు ఉద్దేశం ప్రభుత్వాన్ని మార్చడమేనన్న బీజేపీ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, సీనియర్ న్యాయవా ది, నిరసనకారుల బృంద సభ్యుడు ప్రశాంత్ భూషణ్ మాట్లాడు తూ, "అవును, మేము ప్రభుత్వాన్ని మార్చాలనే కోరుకుంటున్నాం" అని చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలతో నిరసనకారుల అంతర్గత ఎజెండా స్పష్టమైందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్రంగా స్పందించారు. గురువారం సాయంత్రం ఢిల్లీలో ఏఐ ఎస్ఏ నాయకురాలు నేహా బోరా, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేలతో కలిసి ప్రశాంత్ భూషణ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. "ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో నేరం కాదు. ఈ పోరాటం ఇప్పుడు నిజంగా ప్రభుత్వాన్ని మార్చడం కోసమే. ప్రభుత్వం ఇలాగే నిరంకుశంగా వ్యవహరిస్తే, కచ్చితంగా వ్యవస్థలో మార్పు వస్తుంది. గతంలో బీజేపీ కూడా అధికార మార్పిడి కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టింది. ఇప్పుడు మేము చేస్తుంటే కుట్ర అని ఆరోపిస్తారా? ఈ నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్న సర్కారుపై మా పోరాటం కొనసాగుతుంది" అని ఆయన



స్పష్టం చేశారు. ప్రశాంత్ భూషణ్ వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ శుక్రవారం లక్నోలో ఘాటుగా స్పందించారు. "అరాచక రాజకీయాల్లో యువతను పావులుగా మార్చాలని నిరసనకారులు కుట్ర పన్నుతున్నారు. బంగ్లాదేశ్ తరహాలో ఇక్కడ కూడా ప్రభుత్వాన్ని కూల్చడమే వారి లక్ష్యం. దీన్నిబట్టి వారి అసలు ఎజెండా తేటతెల్లమవు తోంది" వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ, ఆయన అను చరులు దేశంలో అశాంతిని రేకెత్తించడం, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం మానుకోవాలని రాజ్ నాథ్ హితవు పలికారు.

# గవర్నర్ కోటాలో మల్లాది పవన్ పేరును పరిశీలించాలి

## - బ్రాహ్మణ సంఘం నాయకులు జాలీగామ వి ఎల్ నరసింహారావు ( సింహం పంతులు)



**రంగారెడ్డి, అక్టోబర్ 16 (సూర్య సేన):** కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ స్కీమ్ డిపార్ట్మెంట్ చైర్మన్ వార్ రూమ్ చైర్మన్గా నిరంతరం అలుపెరగకుండా బాధ్యతలు నిర్వహించిన ఆత్మీయులు అందరివాడు సౌమ్యుడు ఉన్నత విద్యావంతుడు కార్యదర్శిత కలిగిన యువకుడు మల్లాది పవన్ ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఎన్నిక చేయాలని ప్రముఖ బ్రాహ్మణ నాయకులు జాలీగా మా వి ఎల్ నరసింహారావు ( సింహం పంతులు) కోరారు. శుక్రవారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇతర మంత్రివర్గం గౌరవ మంత్రులు అందరూ కలిసి సహకరించి మల్లాది పవన్ ను ఆశీర్వదించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా, అవకాశం ఇవ్వాలని జాలీగామా వి ఎల్ నరసింహారావు కోరారు.

# రంగారెడ్డి జిల్లాడిసిసి అధ్యక్షురాలిగా పదవి బాధ్యతలు స్వీకరించిన పారిజాతకు అభినందనలు

## - బావోజు సిద్దేశ్వర చారి సోషల్ మీడియా కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్

**రంగారెడ్డి, అక్టోబర్ 16 (సూర్య సేన):** రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలుగా గాంధీభవన్లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన చిగురింత పారిజాత నరసింహారెడ్డికి కాంగ్రెస్ పార్టీసోషల్ మీడియా కన్వీనర్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ కన్వీనర్ సిద్ధా బావోజా చారీ అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిజాత మరిన్ని పదవులు స్వీకరించాలని మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పారిజాత మాట్లాడుతూ తనకు ఈ పదవిని కట్టబెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్లశ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక పూజలు

## - మహా అన్నప్రసాదంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి



**హుజూర్‌నగర్ ప్రతినిధి, అక్టోబర్ 16 (సూర్య సేన):** దేవీ నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని టీచర్స్ కాలనీలో కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి మండపం వద్ద శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. కాలనీ మహిళా ఉత్సవ కమిటీ సభ్యులు, భాజపా నాయకుడు బెల్లంకొండ నరేష్ ఆధ్వర్యంలో సైదిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ నరేష్, దొంతగాని అంజమ్మ, బెల్లంకొండ సౌజన్య, రావినూతల ఇందిరమ్మ, మహిళా ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం



**అనంతగిరి ప్రతినిధి, అక్టోబర్ 16 (సూర్య సేన):** తెలంగాణా శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో ప్రారంభం అయిన అన్నప్రసాద వితరణ 10,వ రోజు సుమారుగ 220లి మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించినారు, దాతలుగా మహారాజపోశకులు లిశ్రీ బుర్ర పుల్లారెడ్డి – సుధారాణి మరియు పసుమర్తి హరిప్రకాష్ – ప్రత్యూష దంపతులు దాతలుగా వ్యవహారించినారు.కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు , పందిరి వీరయ్య,అయితనబోయిన వెంకటేశ్వర్లు, ఆనంతుల ఉపేందర్, పి. నరసింహారావు,మాలధారణ స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు..

### యాసంగిలో వరి సాగు వద్దు..

# ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపండి

## - ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే ప్రమాదం
## - నీరు, విద్యుత్ వినియోగం తగ్గించే పంటలే మేలు
## - రైతులు నష్టపోకుండా అవగాహన కల్పించాలి: ప్రత్యేక అధికారి దాసరి హరిచందన





**నల్గొండ, అక్టోబర్ 16 (సూర్య సేన):** ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగి సీజన్‌లో బోర్లు, బావుల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేయవద్దని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి దాసరి హరిచందన సూచించారు. అధిక నీరు అవసరమయ్యే పంటల సాగుతో భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోవడంతో పాటు విద్యుత్ వినియోగం పెరుగుతుందని, ఆశించిన దిగుబడులు రాకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యవసాయం, పంటల సాగు, తాగునీరు, విద్యుత్ తదితర రంగాలపై ఎల్‌నినో ప్రభావాన్ని సమీక్షించేందుకు శుక్రవారం ఆమె నల్గొండ జిల్లాకు వచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం కనగల్ మండలం శేరిలింగోటం గ్రామ పరిధిలో నీరు లేక ఎండిపోయిన వరి, పత్తి పొలాలను పరిశీలించారు. అక్కడి రైతులతో ముఖాముఖి మాట్లాడి పంటల పరిస్థితి, సాగునీటి లభ్యత, ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని వరి సాగు చేయవద్దని వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం ముందుగానే రైతులకు సూచించారని హరిచందన తెలిపారు. అయినప్పటికీ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి సాగు చేపట్టడంతో పంట చేతికొచ్చే దశలో భూగర్భ జలాలు అడుగంటిపోయి పొలాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. పత్తి పంటలు సైతం నీటి కొరతతో దెబ్బతింటున్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయడం వల్ల భూగర్భ జలాలపై భారం పెరగడంతో పాటు విద్యుత్ వినియోగం కూడా అధికమవుతుందని వివరించారు. తగినంత నీరు అందక పంటలు దెబ్బతింటే రైతులు పెట్టుబడులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పటికే పంట నష్టాలను ఎదుర్కొన్న రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకోవాలని, ఇతర రైతులు కూడా నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా రాబోయే యాసంగి సీజన్‌లో బోర్లు, బావుల కింద వరి సాగుకు దూరంగా ఉండాలని, తక్కువ నీటితో పండే స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. తక్కువ నీరు అవసరమయ్యే పంటల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం విత్తనాలతో పాటు అవసరమైన ఇతర సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. రైతులు పరిస్థితులను అర్థం చేసుకొని నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని హరిచందన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి శేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పిఆర్టియుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్ రెడ్డి






**నల్గొండ ప్రతినిధి, అక్టోబర్ 16 (సూర్య సేన):** నల్లగొండలో జరుగుతున్న పి ర్ టీ యు ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలొ పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షునిగా సుంకరి బిక్షం గౌడ్ ప్రధాన కార్యదర్శిగా డి మధుసూదన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక అయిన సుంకరి బిక్షం, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయిన మధుసూదన్ రెడ్డి ని రెండవ రోజు కౌన్సిల్ లో ఎన్నికల అధికారులుగా విచ్చేసిన పేరి వెంకట్ రెడ్డి, గుండు లక్ష్మణ్, మనోహర్ రావు లు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే 72,457 ఆన్లైన్ సభ్యత్వం తో అతిపెద్ద సంఘమైన పిఆర్టియు సంఘ నూతన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకోబడిన బిక్షంగౌడ్, మధుసూదన్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే గురుతరమైన బాధ్యత వీరిపై ఉన్నదని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్టియు ఎమ్మెల్సీ అధికారిక అభ్యర్థిగా ఎంతో ఉద్యమ చరిత్ర ఉన్న ఒక సామాన్యుడు ఈ రోజే రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నిక అయిన సుంకరి బిక్షం గౌడ్ ని ప్రకటించారు.రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి గారు మాట్లాతు ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని, పిఆర్సి సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలియ చేస్తూ రాబోయే గ్రద్యుయేట్స్ మ్మెల్సీ ఎన్నికలలో సుంకరి బిక్షం గౌడ్ కి రాష్ట్ర పెన్షనర్స్ సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర సంఘ అధ్యక్షునిగా ఎన్నుకోబడిన భిక్షంగౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, పట్టభద్రుల పరిష్కారం కోసం చట్టసభల్లో తన వానిని వినిపించడానికి మీ ముందుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా వస్తున్నానని తెలియజేశారు. గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో తాత్సారం చేసి మూల్యం చెల్లించుకుందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సమస్యల పరిష్కారంలో మొండిగా వ్యవహరిస్తున్నదని తెలియజేశారు. కనీసం ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వకుండా గత పాలన ఉన్నంత వరకు అంటే 10 యేండ్ల లో ఒక్కటి అంటే ఒక్కటి ప్రమోషన్ ఇవ్వకుండా దాట వేసిన ఆ పార్టీ అభ్యర్థి కి ఓటేస్తే మనం దానికి మద్దతు ఇచ్చినట్టే అవుతుందని ఈ ప్రభుత్వం వచ్చాక కనీసం ఒక్కటి అంటే ఒక్కటి డిమాండ్స్ నేరవర్చ కుండా మొండిగా వ్యవహారిస్తున్న ఈ ప్రభుత్వం అభ్యర్థికి ఓటేస్తే మాకు ఏమి ఇవ్వకున్నా పరవాలేదు అన్నట్టు మద్దతు ప్రకటించి నట్టు అవుతుందని కావున 30 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారంలో అనుభవమున్న, కొట్లాడే నన్ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పిఆర్టియు సంఘ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, జగన్మోహన్ గుప్తా, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణరెడ్డి జానారెడ్డి, గీత, వాణి విజయలక్ష్మి, కళావతి, శ్రీవిద్య జానకి సత్యవతి, 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

# ఆర్థిక మోసాల కట్టడికి పోలీసు--బ్యాంకుల సమన్వయం

## -- బ్యాంకు అధికారులకు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచన






**హుజూర్‌నగర్ ప్రతినిధి, అక్టోబర్ 16 (సూర్య సేన):** ప్రజల ఆర్థిక భద్రతకు పోలీసు శాఖ, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో బ్యాంకు అధికారులకు వినియోగదారుల రక్షణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్ లావాదేవీల పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఓటీపీ, పిన్ నంబర్లను ఇతరులతో పంచుకోవద్దని ప్రజలకు తెలియజేయాలన్నారు. అనుమానాస్పద లావాదేవీలు గుర్తించిన వెంటనే స్పందించి, బాధితులకు సత్వర సహాయం అందించేలా పోలీసు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ చరమంద రాజుతో పాటు హుజూర్‌నగర్ రూరల్ పరిధిలోని ఐదు మండలాల ఎస్ఐలు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# నీటి వృధాను అరికట్టండి

## - రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు

రంగారెడ్డి, అక్టోబర్ 16 (సూర్య సేన): ఎలినీనో ప్రభావంతో తాగునీటి సమస్య అధికంగా ఉండే అవకాశం ఉంది కావున ప్రజలు నీటిని వృధా చేయకుండా నల్లాలు ఆన్ఆఫ్ ఉండే విధంగా చూసుకోవాలని పైప్లైన్ల లీకేజీలను అరికట్టాలని లీకూ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించాలని పశుగ్రాసానికి ఇబ్బందులు క… కోవాలని పంట వ్యర్థాలను వృధా చేయకుండా చు… లిగిన రైతులు తమ పొలాల్లో మేత కోసం కొ… ం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. లోటు వ… యాసంగి సీజన్లో నీటి లభ్యతాన్ని బట్టి పంటను సా… లకు అవగాహన కల్పించాలని పంటలు లే… పరిస్థితులు తలెత్తుతాయని రాంజీ పథకం కిం… కల్పిస్తున్న ఎలినినో ప్రభావంతో అవి చాలా ప్ర… ప్రత్యేకించి నీటి కరువును జయించడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పంట పొలాలలో వంటకుంటా కమ్యూనిటీ సోప్ బిట్లు బోర్వెల్ రీఛార్జి స్ట్రక్చర్లు ఏర్పాటు చేయడం వలన భూగర్భ జలాలు పెంపొందించుకోవచ్చు అని తెలిపారు ఎలినీనా ప్రభావంతో భూగర్భ జలాల పరిస్థితి దారుణంగా పడిపోయే ప్రమాదం ఉందని ఉన్న కొద్దిపాటి నీటితో ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని అత్యధికంగా కూరగాయలు ఆకుకూరలు సాగు చేయాలని సూచించారు. నీటి పొదుపు పాటించాలని కోరారు. యాసంగిలో వరి పంటను పూర్తిగా నిలిపివేయాలని ప్రభుత్వం సూచించిన దానిని అమల్లో పెట్టాలని కోరారు.



# కష్టాలను జయించిన పాండవులే ఆదర్శం



**గరిడేపల్లి ప్రతినిధి, అక్టోబరు 16 (సూర్య సేన):** కష్టాలు ఎదురైనా ధర్మమార్గాన్ని వీడకుండా లక్ష్యం దిశగా సాగిన పాండవుల జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. మహాభారతంలోని పాండవుల ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో ముదిరాజుల కులదైవమైన పాండవుల ఆలయాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులను ధైర్యంగా ఎదుర్కొంటూ, ధర్మం పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. పాండవులు చూపిన స్ఫూర్తిని యువత అలవర్చుకొని, విలువలకు ప్రాధాన్యమిస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపుర అంజన్‌రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్‌గౌడ్, బండ నర్సిరెడ్డి, కర్నే అరుణలక్ష్మీనారాయణ, ముదిరాజు సంఘం నాయకులు చామకూరి నాగేశ్వరరావు, చామకూరి దశరథ, ప్రధాని సైదులు, జిట్టబోయిన పకీరయ్య, మత్స్యకార్మిక సహకార సంఘం డైరెక్టర్లు, పలువురు కులస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



**నాగార్జునసాగర్, అక్టోబర్ 16 (సూర్య సేన):** సాగర్ హిల్ కాలనీ లోని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు ఢిల్లీలో జరుగుతున్నటువంటి ఖ-17 బ్యాడ్మింటన్ నేషనల్ కు సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఉజ్వల్,హరి ప్రసాద్ లను అభినందిస్తూ విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉంటే ఎల్లప్పుడూ మానసికంగా కూడా దృఢంగా ఉంటారని వెల్లడిస్తూ మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా కల్పిస్తానని హామీ ఇచ్చిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

# వెంకటనారాయణ మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు : కీసర సంతోష్ రెడ్డి

**మోతే, అక్టోబర్ 15 (సూర్య సేన):** మోతె మండలం బోడబండ్ల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపెల్లి వెంకటనారాయణ అకాల మరణాన్ని చింతిస్తూ వారి పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండాతో మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంపెల్లి ఉమ శ్రీను, ఉప సర్పంచ్ ఉసిరికపల్లి శైలేందర్ రావు, ఏపురి నరేష్, ఉమేష్ వార్డు సభ్యులు మండల నాయకులు కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు..

# రాష్ట్రస్థాయి పోటీలకు ఆహ్వానం

- ఫోటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ పోటీలకు ఈ నెల 28 వరకు దరఖాస్తులు
- విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.. అక్టోబర్ 26 చివరి గడువు
- పోటీల్లో పాల్గొనాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపు



నల్గొండ ప్రతినిధి, అక్టోబర్ 16 (సూర్య సేన): పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, లఘుచిత్రాల పోటీలతో పాటు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. ఈ పోటీల్లో ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, లఘుచిత్రాల రూపకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పోలీస్ ఫ్లాగ్ డే, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా ఫోటోగ్రఫీ, లఘుచిత్రాల పోటీలు నిర్వహిస్తున్నారు. అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందించే తీరు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో అందించే సేవలు, ఇతర సందర్భాల్లో పోలీసుల సేవలు, త్యాగాలు, కీర్తి ప్రతిష్ఠలను ప్రతిబింబించే అంశాలపై గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు తీసిన మూడు ఫోటోలను పోటీలకు పంపించవచ్చు. అలాగే మూడు నిమిషాలకు మించని నిడివి గల లఘుచిత్రాలను సమర్పించవచ్చు. ఆసక్తి గల వారు తమ ఫోటోలు, లఘుచిత్రాల సాఫ్ట్ కాపీలను అక్టోబర్ 28వ తేదీలోగా "దరఖాస్తు లింక్" (https://forms.gle/gVpPmmWFrWZNNRBF6) ద్వారా నమోదు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. విద్యార్థుల కోసం మూడు భాషల్లో, అంటే తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలో ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ఆరు నుంచి పన్నెండో తరగతి విద్యార్థులు 'సైబర్ నేరాల నివారణలో పోలీసు, పౌరుల పాత్ర', 'మాదకద్రవ్యాల ముప్పు నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు వాటికి ఎలా దూరంగా ఉండాలి' అనే అంశాల్లో ఏదో ఒక అంశాన్ని ఎంచుకొని వ్యాసం రాయవచ్చు. డిగ్రీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు 'సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర', 'తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర' అనే అంశాల్లో ఏదో ఒకదానిపై వ్యాసం సమర్పించవచ్చు. విద్యార్థులు అక్టోబర్ 26వ తేదీలోగా తమ వ్యాసాలను సమర్పించాలి. వ్యాసం 500 పదాలకు మించకుండా కాగితంపై రాసి, దాని చిత్రాన్ని లేదా పీడీఎఫ్ రూపంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. పాల్గొనదలచిన వారు "వ్యాసరచన పోటీ దరఖాస్తు లింక్" (https://forms.gle/YkeKUscWu5LFYWFH7) ద్వారా తమ పేరు, విద్యార్హత, ఇతర వివరాలను నమోదు చేయాలని ఎస్పీ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడంతో పాటు, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకోవడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. ఔత్సాహికులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటుకోవాలని, పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# శక్తి స్వరూపిణి అమ్మవారి ఆరాధనకు ప్రతీక శరన్నవరాత్రులు

- శ్రీ సరస్వతి దేవి (మూల నక్షత్రం) అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు





అనంతగిరి ప్రతినిధి, అక్టోబర్ 16 (సూర్య సేన): అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామం దేవి నవరాత్రులు ఘనంగా ని నిర్వహిస్తున్నారు యువ యూత్ కమిటీ సభ్యులు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే పర్వదినాల్లో దేవి శరణ నవరాత్రులకు విశిష్టమైన స్థానం ఉంది జగన్మాత ఆదిపరాశక్తి అయిన దుర్గాదేవి తొమ్మిది రోజులు పాటు వివిధ రూపాలలో ఆరాధిస్తూ ఈరోజు శుక్రవారం శ్రీ సరస్వతి దేవి అవతారం భక్తులకు దర్శనమిచ్చి భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పర్వదినాలు ప్రజల్లో భక్తి భావాన్ని ఆధ్యాత్మిక చింతనను ధర్మంపై విశ్వాసాన్ని పెంపొందిస్తాయి చెడుపై మంచి సాధించిన విజయానికి అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ధర్మంపై ధర్మం సాధించిన విజయానికి శరన్నవరాత్రులు నిలిచాయి ఈ సందర్భంగా కుంకుమ పూజ అయ్యగారు చేతుల మీదగా పూజ చేయడం జరిగినది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు..

# తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

## - మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి



నల్గొండ ప్రతినిధి, అక్టోబర్ 16 (సూర్య సేన): శుక్రవారం నల్గొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మాట్లాడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారుమహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, మహిళలందరూ ఐకమత్యంతో పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, సూరెడ్డి సరస్వతి, స్వాతి కరుణాకర్ రెడ్డి, సదా లక్ష్మీ, స్వరూప, రుద్ర, పద్మ, నారాయణమ్మ, వెంకటమ్మ, సరోజ, నిర్మల, పెరిక లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు




సూర్యాపేట, అక్టోబర్ 16 (సూర్య సేన): సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం మహిళా పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, చిన్నారుల సమక్షంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ గారు మహిళా పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు బతుకమ్మ, దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి వేడుకలు సిబ్బంది మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది అందరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని, పరస్పర సహకారంతో విధులు నిర్వహిస్తూ సంతోషంగా జీవించాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళా పోలీసు సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొనడంతో జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు. అందరూ సంతోషంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమం నందు అడ్మినిస్ట్రేటివ్ అధికారి మంజు భార్గవి, డిఎస్పి నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, జానయ్య, మహిళా సూపరింటెండెంట్ లు సబితా రాణి, శ్రీదేవి, మహిళా ఎస్ఐ లు ఝాన్సీ రాణి, తేజస్విని, మహిళా సిబ్బంది అరుణ, కవిత, జ్యోతి, పోలీసు సంఘం అధ్యక్షులు రమేష్, సెక్రెటరీ కిరణ్, సంఘం సభ్యులు, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయండి

- రానున్న నాలుగైదు నెలలు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి
- యాసంగిలో వరికి బదులు తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి
- మూడు జిల్లాల అధికారులకు ప్రత్యేక అధికారి దాసరి హరిచందన ఆదేశాలు





నల్గొండ, అక్టోబర్ 16 (సూర్య సేన): ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో తాగునీరు, వ్యవసాయం, విద్యుత్, పశుగ్రాసం తదితర రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సూక్ష్మ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. రానున్న నాలుగైదు నెలల్లో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో మూడు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీరు, విద్యుత్ వినియోగం, భూగర్భ జలాలు, పశు గ్రాసం తదితర అంశాలపై ఎల్‌నినో ప్రభావాన్ని సమీక్షించి, ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో ప్రభావం డిసెంబర్ చివరి నాటికి తీవ్రస్థాయికి చేరే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని హరిచందన తెలిపారు. ఈ పరిస్థితులు వ్యవసాయం, భూగర్భ జలాలు, తాగునీరు, విద్యుత్ రంగాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రస్తుతం రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను అంచనా వేయాలని, వాటి ద్వారా చివరి గ్రామానికి, చివరి ఇంటికి సైతం నీరు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూగర్భ జలాలు, పనిచేస్తున్న బోర్లు, గ్రామాల్లోని నీటి నిల్వ వనరులు, వాటర్ ట్యాంకుల పనితీరుపై గ్రామాల వారీగా సమగ్ర వివరాలు సేకరించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి కొరతపై ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించి, నీటిని పొదుపుగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో భూగర్భ జలాలు తగ్గిపోయినా ప్రజలకు తాగునీరు అందించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేపట్టాలని చెప్పారు. భూగర్భ జలాల పెంపునకు వి.బి.-జి. రామ్‌జీ పథకం కింద పెద్దఎత్తున నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, ప్రతి గ్రామంలో నీటి నిల్వ నిర్మాణాలు, మ్యాజిక్ సోక్ పిట్లు, సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో వృథా నీటిని తిరిగి వినియోగించుకునేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. యాసంగి సీజన్‌లో రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని హరిచందన సూచించారు. ప్రతి రైతు నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూక్ష్మ సేద్యంలో భాగంగా బిందు, తుంపర సేద్య పద్ధతులను ప్రోత్సహించాలని, రైతులకు అవసరమైన అవగాహన కల్పించాలని తెలిపారు. డిసెంబర్, జనవరి నెలల్లో పరిస్థితులు మరింత తీవ్రతరం అయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ప్రతి గ్రామంలో ముందుగానే వనరులను గుర్తించాలని సూచించారు. విద్యుత్ అధికంగా వినియోగించే ప్రాంతాలు, విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే నష్టాలను గుర్తించి పొదుపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సౌర విద్యుత్, సౌర బ్యాటరీలు, సౌర మోటార్లు, సూర్య గృహ పథకం వంటి ప్రత్యామ్నాయాలపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక సర్పంచుల సహకారంతో గ్రామాల్లో ఈ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కోరారు. వి.బి.-జి. రామ్‌జీ పథకం కింద పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స సదుపాయాలు, నీడ కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండలు, నీటి కొరత కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి వారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గ్రామస్థాయి ప్రణాళికల ఆధారంగా మండల, జిల్లా స్థాయి కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణం కంటే 34 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని, ఏడు మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం ఉందని వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు, తాగునీరు, వ్యవసాయంపై ప్రభావం పడుతోందన్నారు. రైతులు వరికి బదులుగా ఉద్యాన పంటలు, పెసర్లు, కందులు సాగు చేసేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వి.బి.-జి. రామ్‌జీ పథకం కింద వాననీటి సంరక్షణ పనులు చేపడుతున్నామని, యాసంగిలో పెసర్లు, ఉలవలు వంటి తక్కువ నీటితో పండే పంటల సాగుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. తక్కువ నీటితో పంటలు పండించేందుకు అవసరమైన స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదించామని, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు నిధులు కేటాయిస్తే ప్రత్యామ్నాయ పంటల సాగును మరింత ప్రోత్సహించవచ్చని వివరించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తమ జిల్లాల్లో ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయం, భూగర్భ జలాలు, విద్యుత్, తాగునీరు, పశుగ్రాసం, సాగునీటి పరిస్థితులను వివరించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టనున్న ప్రత్యామ్నాయ చర్యలను ప్రత్యేక అధికారికి తెలియజేశారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, సూర్యాపేట అదనపు కలెక్టర్ హరి సింగ్, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలినా చింగ్థియాన్ మావి, మూడు జిల్లాల వ్యవసాయ, ఉద్యానవన, భూగర్భ జలాలు, విద్యుత్, మిషన్ భగీరథ, ప్రజారోగ్యం, నీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

## : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట, అక్టోబర్ 16 (సూర్య సేన): సాంస్కృతిక వారసత్వానికి, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐక్యతను చాటే పండుగ

మహిళలందరూ సమిష్టిగా చేరి బతుకమ్మ ఆడటం వల్ల సమాజంలో సాంఘిక ఐక్యత మరింత బలపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు విశిష్టమైన పేర్లతో వేడుకలు జరుపుకుంటారని, ఇందులో భాగంగా ఆరవ రోజు ప్రకృతి ప్రసాదించిన తంగేడు, గునుగు, బంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో వేడుకలు జరుపుకోవడం కన్నుల పండుగగా ఉందన్నారు. ఈ వేడుకల్లో కలెక్టరేట్ మహిళా అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.

నిమజ్జన ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు

బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు మరియు వాగుల వద్ద మహిళలు తగిన జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ కోరారు. జిల్లా వ్యాప్తంగా నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఎల్నినో ఎదుర్కొనేందుకు సిద్ధం

ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయ రంగానికి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని, పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం ఎదురయ్యే అవకాశం ఉన్నందున, దానిని ధీటుగా ఎదుర్కొనేందుకు పూర్తి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ?ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు

?ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పరిగణనలోకి తీసుకుంటూ ముందుకెళ్తున్నామని వివరించారు. భవిష్యత్తులో అందరికీ మంచి రోజులు రావాలని, ప్రజలందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈవో శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, పరిశ్రమల శాఖ జీఎం భారతి, డిఐఈఓ సులోచన రాణి, డీఎస్సీడీఓ లత, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యూవో నరసింహారావులతో పాటు మహిళా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సంపాదకీయం

**శనివారం, అక్టోబర్ 17, 2026**

### ఆకలి లేని సమాజం..

# కల్తీ లేని ఆహారం

ఆహారం ప్రతి మనిషి ప్రాథమిక హక్కు. పోషకాహారం ఆరోగ్యానికి పునాది. కల్తీ లేని ఆహారం ప్రజల ప్రాణాలకు రక్షణ. ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు ఆకలి, పేదరికంతో అలమటిస్తుంటే.. మరోవైపు ఆహారాన్ని వృథా చేయడం, అధిక లాభాల కోసం ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడడం సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. మనిషి ప్రాణాలను నిలబెట్టాల్సిన ఆహారమే అనారోగ్యానికి కారణమైతే అంతకంటే దురదృష్టకరమైన విషయం మరొకటి ఉండదు. ఆకలి నిర్మూలనతోపాటు పోషకాహార భద్రత, ఆహార నాణ్యత, కల్తీ రహిత ఆహార సరఫరాపై సమాజం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రతి సంవత్సరం అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ ఎఫ్ఎఒ 1945 అక్టోబర్ 16న స్థాపించబడిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆకలిని నిర్మూలించడం, ఆహార భద్రతను పెంపొందించడం, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, పోషక విలువలతో కూడిన ఆహారం అందుబాటులోకి తీసుకు రావడం దీని ప్రధాన లక్ష్యాలు. ఆహారం అనేది కేవలం ఆకలి తీర్చుకునే సాధనం మాత్రమే కాదు. అది మనిషి ఆరోగ్యానికి, పిల్లల శారీరక ఎదుగుదలకు, మానసిక వికాసానికి, శ్రమశక్తికి పునాది. ప్రతి వ్యక్తికీ సరిపడా, నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందడం సమాజ అభివృద్ధికి అత్యవసరం. పేదరికం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, ప్రకృతి వైపరీత్యాలు, ఆహార ధరల పెరుగుదల వంటి కారణాలు అనేక కుటుంబాల ఆహార భద్రతను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా పేద కుటుంబాలు, వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, నిరుపేద కార్మికులు పోషకాహార లోపంతో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువగా ఉంది. ఆకలి నిర్మూలన కోసం ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నాణ్యమైన ఆహార ధాన్యాలను అందించాలి. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అమలవుతున్న భోజన పథకాల ద్వారా పిల్లలకు తగిన పోషకాహారం అందేలా చూడాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరుతున్నాయా లేదా అన్నది నిరంతరం పర్యవేక్షించాలి. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం కేవలం దాతృత్వం కాదు.. అది మానవత్వానికి ప్రతీక. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ పస్తులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు సమన్వయంతో పనిచేయాలి. కడుపు నిండా తినడం మాత్రమే సరిపోదు.. శరీరానికి అవసరమైన పోషకాలు అందడం కూడా ముఖ్యం. పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు, తగిన మోతాదులో ప్రోటీన్ పదార్థాలు ఆహారంలో ఉండాలి. పిల్లలు, కౌమారదశలో ఉన్నవారు, గర్భిణులు, వృద్ధుల పోషక అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అధికంగా నూనె, ఉప్పు, చక్కెర కలిగిన ఆహార పదార్థాలను పరిమితంగా తీసుకోవాలి. సమతుల్య ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి, బాధితులకు అవసరమైన పోషకాహార సహాయం అందించాలి. పోషకాహారం అందుబాటులో ఉండటమే కాకుండా, అది సురక్షితంగా ఉండటం కూడా అంతే ముఖ్యం. నాణ్యత లేని ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున ఆహార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజల ఆకలి తీర్చే ఆహారమే వారి ఆరోగ్యానికి ముప్పుగా మారడం తీవ్ర ఆందోళనకరం. అధిక లాభాల కోసం కొందరు వ్యాపారులు పాల ఉత్పత్తులు, వంట నూనెలు, మసాలా దినుసులు, స్వీట్లు, తినుబండారాలు తదితర ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడుతున్నారనే ఫిర్యాదులు ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తున్నాయి. ఆహార పదార్థాల్లో కల్తీ, నాణ్యతలేని పదార్థాల వినియోగం, అపరిశుభ్రమైన తయారీ విధానాలు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. కల్తీ పదార్థాల స్వభావం, మోతాదును బట్టి విషపూరిత ప్రభావాలు, జీర్ణకోశ సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆహారాన్ని విక్రయించే వ్యాపారులు ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలి. అధిక లాభాల కోసం నాణ్యతను తాకట్టు పెట్టడం, గడువు ముగిసిన పదార్థాలను విక్రయించడం, అపరిశుభ్రమైన పరిస్థితుల్లో ఆహారాన్ని తయారు చేయడం వంటి చర్యలకు పాల్పడకూడదు. ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించడం వ్యాపారుల నైతిక బాధ్యత. ఆహార కల్తీని అరికట్టడంలో సంబంధిత అధికారుల పాత్ర అత్యంత కీలకం.


సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048


# ‘సర్’ తనిఖీలో ముస్లిం ఓటర్లే టార్గెట్?



ఢిల్లీ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉపయోగించిన ‘తార్కిక అసంగతి’ (లాజికల్ డిస్క్రెపన్సీ) అనే వర్గీకరణపై ఇప్పుడు తీవ్రమైన చర్చ జరుగుతోంది. దీనిపై ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన డేటా విశ్లేషణ ప్రకారం తనిఖీకి అధికంగా ముస్లిం ఓటర్లే ఎంపికయ్యారనే పరిస్థితి కనిపించింది. కేవలం కొంతమందిని జాబితానుంచి మినహాయించడం కాకుండా ఉద్దేశపూర్వకంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకుని రూపకల్పన చేశారన్న తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం ఢిల్లీ ఓటర్ల జాబితాలో మొత్తం ఓటర్లలో ముస్లింల వాటా 13.6 శాతం ఉండగా, తార్కిక అసంగత జాబితా కింద గుర్తించిన ఓటర్లలో ముస్లింల వాటా 20.3 శాతం ఉండటం గమనార్హం. ‘సర్’ ప్రక్రియలో ఓటరు వివరాలు, చిరునామా, కుటుంబ సంబంధాలు, పాత ఓటర్ల జాబితాతో సరిపోల్చడం తదితర విధానాలు ఉంటాయి. ఇక లాజికల్ డిస్క్రెపన్సీ ప్రక్రియలో ఓటరు రికార్డు లోని కొన్ని వివరాలు సాఫ్ట్‌వేర్ నిర్ణయించిన ప్రమాణాలకు సరిపోలడం లేదని గుర్తించడం జరుగుతుంది, ప్రతి వెయ్యిమంది ముస్లిం ఓటర్లలో 318 మంది ఫ్లాగ్ కాగా, ముస్లిమేతర ఓటర్లలో ప్రతి వెయ్యిమందిలో 197 మంది ఫ్లాగ్ అయ్యారని నివేదిక అంచనా వేసింది. ఫ్లాగ్ అంటే ఆ వ్యక్తి అనర్హుడని, లేదా ఆయన ఓటు తొలగించబడిందని అర్థం కాదు. ఇది అదనపు పరిశీలన అవసరమని సూచించే గుర్తు మాత్రమే, దీని బట్టి ముస్లిమేతర ఓటర్లతో పోలిస్తే 60 శాతం అధిక రేటుతో ముస్లిం ఓటర్లు ఫ్లాగ్ అయ్యారని అంచనా. ఇక సర్ ప్రక్రియలో కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన అసమానతలు గుర్తించే విధానం ఏకపక్షంగా ఉంటోంది. కుటుంబ పరిమాణం లేదా పిల్లల వయస్సులకు సంబంధించిన ఐదు కారణాలతో ఫ్లాగ్ అయిన సుమారు 6.75 లక్షల ఓటర్లలో దాదాపు 30 శాతం మంది ముస్లింలని నివేదిక పేర్కొంది. ఇది ముసాయిదా జాబితాలో ముస్లింల వాటా 13.6 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. ఓటరు అర్హతకు ఈ ప్రమాణాలు దేనితో సంబంధం లేదు. ఒక వ్యక్తి ఓటరుగా ఉండాలంటే అతను లేదా ఆమె భారతీయ పౌరుడై, కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. సంబంధిత నియోజకవర్గంలో నివసిస్తూ ఉండాలి. లాల్‌బాబు హుస్సేన్ కేసు (1998) ప్రకారం గతంలో ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఆ వ్యక్తి పేరు ఉంటే అతను భారతీయ పౌరుడే అని నిరూపించుకునే సాక్ష్యంగా ఉపయోగపడుతుంది. అటువంటి వ్యక్తి పేరును ఎలాంటి విచారణ జరపకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదు. ఒక ఓటరుకు ఎంతమంది పిల్లలు ఉన్నారు? తల్లిదండ్రుల వయస్సు, పేర్ల లోని అక్షరాల స్పెల్లింగ్‌లో తేడాలు ఉన్నాయా? తదితర అనుమానాలకు ఓటరు అర్హతతో సంబంధం లేదు. భారత ఎన్నికల సంఘం రూపొందించిన 2023 ఓటర్ల జాబితా మార్గదర్శకాల్లోనూ, 2002-03 సంవత్సరాల్లో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ లోనూ ఇలాంటి అంశాలను పరిశీలించాలనే నిబంధనలు ఏవీ లేకపోవడం ప్రత్యేకంగా గుర్తించవలసి ఉంది. బీహార్‌లో సర్ ప్రక్రియ ప్రారంభించినప్పుడు ఓటర్ల నమోదు, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ దశల్లో కొన్ని లోపాలు జరిగాయి. అయితే మతం ఆధారంగా ప్రత్యక్షంగా, లేదా పరోక్షంగా వివక్ష చూపించినట్టు ఆధారాలు లేవు. అయితే ఆ పత్రిక అంచనా ప్రకారం బీహార్‌లో సర్‌కు ముందున్న ఓటర్ల జాబితానుంచి తొలగించబడిన వారిలో సుమారు 18.4 శాతం మంది ముస్లింలు ఉన్నారు. ఇది 2011 జనాభా లెక్కల ప్రకారం బీహార్‌లో ముస్లింల జనాభా వాటా 17.7 శాతానికి దగ్గరగా ఉంది. ఈ విధానంలో ముసాయిదా ఓటర్ల జాబితాలో ఇప్పటికే పేర్లు ఉన్న ఓటర్లను కూడా స్పష్టంగా వివరించని ప్రమాణాల ఆధారంగా గుర్తించి తనిఖీ కోసం ‘ఫ్లాగ్’ చేశారు. అంటే ‘అదనపు పరిశీలన అవసరం’ అని ముద్రవేశారు. ఈ గుర్తింపు ఎన్నికల సంఘం ఉపయోగించిన ‘వఎఐఅవ్’ (ఇసిఐఎన్ఇటి) సాఫ్ట్‌వేర్ ద్వారా జరిగింది. చట్ట ప్రకారం ఓటర్ల నమోదుకు బాధ్యత వహించే ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు (ఇఆర్ఒ) ఈ తనిఖీకి ఎవరిని ఎంపిక చేయాలనే నిర్ణయం తీసుకోకపోవడం వారు ఎంతవరకు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించారో తెలుస్తుంది. బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో ఉన్నవారినే స్పష్టం లేని ప్రమాణాల ఆధారంగా సాఫ్ట్‌వేర్ ద్వారా అనుమానాస్పదంగా గుర్తించిన ఫలితంగా సుమారు 27లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి. వీరిలో 22లక్షల మంది అప్పీలు చేసుకున్నప్పటికీ, ఓటు వేయడానికి గడువు ముగిసే సమయానికి కేవలం 1607 మంది ఓటర్లు మాత్రమే తిరిగి జాబితాల్లో చేర్చబడ్డారు. సెప్టెంబర్ నాటికి పరిష్కరించిన 1.26 లక్షల అప్పీళ్లలో దాదాపు 93 శాతం కేసుల్లో సంబంధిత ఓటర్లను తిరిగి జాబితాల్లో చేర్చారు. అంటే ఎన్నికలకు ముందుగానే భారీ ఎత్తున ఓటర్లను ఓటు హక్కుకు దూరం చేసినట్టు స్పష్టమవుతుంది. తొలగించబడిన వారిలో ముస్లింల శాతమే ఎక్కువగా కనిపిస్తోంది. ఇదే ప్రక్రియను ఇప్పుడు సర్ మూడో దశకు విస్తరించారు. ఇందులో ఢిల్లీ ఉంది. ఢిల్లీలో కూడా ముస్లిం ఓటర్ల పట్ల పక్షపాతం కనిపిస్తోంది. ఎన్నికల చట్టంలో ఎలాంటి ఆధారం లేని, ఏకపక్ష ప్రమాణాలతో సాగుతున్న ఈ సర్ ప్రక్రియ వల్ల కొన్ని వర్గాల పట్ల వివక్ష కనిపిస్తోందన్న ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి. ఢిల్లీ సర్ ప్రక్రియపై సుప్రీం కోర్టు కూడా అనేక అనుమానాలు లేవనెత్తింది. అదనపు తనిఖీలు అవసరమా అని ప్రశ్నించింది. తార్కిక అసంగతి ఏమిటో, దాన్ని సరిచేయడానికి ఏ పత్రాలు అవసరమో స్పష్టం చేయాలని సూచించింది.

# అంతటా హింస ధ్వనే...



వాళ్లు అమ్మాయిల్ని కొట్టారు, యువకుల్ని, పిల్లల్ని కొట్టారు. నినాదాలు ఇస్తున్న వారిని, రోడ్ల వెంట నడుస్తున్న వారిని, ఆసుపత్రికి, ఆఫీసుకి వెళుతున్న వాళ్ళని, చట్టాన్ని కాపాడే లాయర్లను కొట్టా రు. రైతులను, చదువు చెప్పే యూనివర్శిటీ ప్రొఫెసర్‌లనూ కొట్టారు, ప్రతిపక్ష పార్టీల వారిని కొట్టారు. లక్షలాది మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులైన అనేక మంది ఎంఎల్ఎలను, ఎంపిలను కొట్టారు. అడ్డుకోవడం, ఈడ్చివేయడం, కిందపడేసి నలుగురు కలిసి జుట్టుపట్టి లాక్కు వెళ్లడం పోలీసు వ్యాన్లలోకి విసిరివేయడం, దుస్తులు చించేయడం, నెత్తురు కారేలా విచక్షణారహితంగా కొట్టడం, ఇదంతా ఢిల్లీ నడి వీధులలోనే కొన్నాళ్ళుగా జరుగుతూ ఉంది. చివరికి వాళ్ళు వందలాదిమందిని అరెస్టులు చేశారు. వీరందరినీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిర్బంధ శిబిరాలకు తీసుకువెళ్లారు. అనేక మందిపై కేసులు పెట్టారు.

చివరికి తమ వృత్తి ధర్మంలో భాగంగా రిపోర్టు చేయడానికి వచ్చిన జర్నలిస్టులను కూడా విచక్షణారహితంగా కొట్టారు. అరెస్టులు చేశారు. పత్రికా స్వేచ్ఛ అపహాస్యం పాలై, మీడియా రెక్కలు విరుగుతున్నాయి. ఢిల్లీలో జరుగుతున్న ఇలాంటి అనేక ఘటనలను దేశ ప్రజలు నివ్వెరపోయి చూస్తూ ఉన్నారు. భారత దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అనేక అంతర్జాతీయ సంస్థలు పదే పదే హెచ్చరిస్తూ ఉన్నాయి. ఢిల్లీలో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఎస్ఐఆర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న ఆందోళనలను రిపోర్టు చేసేందుకు వెళ్ళిన పత్రికా విలేకరులలో కనీసం 37 మంది జర్నలిస్టులను అక్టోబర్ 10, 11 తేదీలలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో మహిళలు కూడా ఉన్నారు. వీళ్లలో కొందరిని తీవ్రంగా కొట్టారు. వారి ఫోన్‌లను, కెమెరాలను లాక్కున్నారు. ఫుటేజ్ డిలీట్ చేయమని ఒత్తిడి చేసారు. బలవంతంగా రోడ్లపై జర్నలిస్టులను ఈడ్చుకుని వెళ్ళారు.

న్యూస్ లాండ్రి, స్క్రోల్, బిజినెస్ స్టాండర్డ్, పీక్ న్యూస్, ది హిందు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, నవ భారత్, చివరికి బిబిసి విలేకరులు కూడా నిర్బంధాన్ని ఎదుర్కొన్న వారిలో ఉన్నారు. ‘న్యూస్ లాండ్రీ’కి చెందిన అశ్విని కుమార్ సింగ్, ఆస్తా సవ్యసాచి, అన్మోల్ ప్రీతమ్, ‘స్క్రోల్’కు చెందిన ఆయుష్ తివారి తదితరులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకూ నిబంధనలున్నాయి. వారు డ్యూటీలో తప్పనిసరిగా గుర్తింపు బ్యాడ్జిలు, ఖాకీ దుస్తులు ధరించాలి. అతిగా ప్రవర్తించిన, పరిధులను అతిక్రమించిన పోలీసులపైన బాధితులకి ఫిర్యాదు చేసే హక్కు వుంది. కానీ ఇప్పుడు అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం ఏమిటంటే, నేమ్ ప్లేట్లు లేకుండా, ఖాకీ దుస్తులు వేసుకున్న వ్యక్తులు. నెంబర్ ప్లేట్ లేని వాహనాల్లో నిరసనకారులను కొడుతూ తీసుకు వెడుతున్న వాళ్ళు, తమనితాము పోలీసులమని చెప్పుకుంటూ ఉన్నారు. వీరిలో ఆడ, మగ పేరు లేని పోలీసులు ఉన్నారు. అసలు వీళ్ళు నిజంగా పోలీసులేనా? సరికొత్త ఖాకీ దుస్తులు, లాఠీలతో నిండిన వాహనాలను ఢిల్లీ వీధుల్లో నిరసనకారులు, పత్రికా విలేకరులు పోలీసు అధికారులకు చూపినా, వాళ్ళు ఎందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

మరో ఒక వంక, హిందూ సేన, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ వాళ్ళం మేము, హిందూ మతాన్ని, ధర్మాన్ని రక్షించడానికి వచ్చాం, ఢిల్లీ పోలీసులకు మేము అండగా నిలబడతాం అని బాహాటంగా చెబుతూ వీధుల్లో బృందాలుగా తిరుగుతూ వున్నారు కొందరు. వీరు నిరసన తెలుపుతున్న వాళ్ళపై దాడులు, అమ్మాయిలు, మహిళా విలేకరులపై లైంగిక వేధింపులు చేస్తున్నారు. పోలీసులుతోపాటు తిరుగుతూ, ప్రదర్శనకారులపై దాడులకు దిగుతున్న ఈ వ్యక్తులు ఎవరు? అసలు ఎవరు వీళ్ళని పంపారు? ఎక్కడి నుంచి వచ్చారు? పోలీసుల కళ్ల ముందే ఇదంతా జరిగినా, పోలీసులు వీరిని ఎందుకు ఏమీ అనడం లేదు? అమ్మాయిలతో అసభ్యంగా ప్రవర్తించిన ఇలాంటి వాళ్ళలో కొందరిని ప్రజల ఒత్తిడివల్ల అరెస్టు చేసినా, వెంటనే ఎందుకు వదిలేస్తున్నారు? అనే సందేహాలు దేశమంతటా అందరికీ కలుగుతున్నాయి.

నీట్ పేపర్ లీక్, ధర్మేంద్ర పధాన్ రాజీనామా చేయాలనీ అంటూ జరిగిన జంతర్ మంతర్ –1, నిరసనల్లో కూడా సాదా దుస్తులు ధరించిన వ్యక్తులు లాఠీలు చేతబట్టి నిరసనకారులపై దాడి చేశారనే ఆరోపణలు వచ్చాయి. పోలీసులు వీళ్ళని స్పాటర్స్ అని, క్రౌడ్ కంట్రోల్ కోసం స్పెషల్ బ్రాంచ్, క్రైమ్ బ్రాంచ్ నుంచి వాళ్ళు వచ్చారని చెప్పారు మొదట. దీనిపై అనేక విమర్శలు వచ్చాక, ఇలాంటి వాళ్ళకు యూనిఫాం మాత్రమే ధరించాలి, సాదా దుస్తులు వద్దు అని ఆదేశాలు ఇచ్చారని అంటారు. అందుకే జన్ జీ తరం వీళ్ళని ఇప్పుడే అమెజాన్ నుండి ఖాకీ దుస్తులు ఆర్డర్ చేసుకుని, వేసుకుని వచ్చారు అని, వర్దీ చోడో, ఆర్ఎస్ఎస్ నిక్కర్ పైనో అంటూ పోలీసులను ఎగతాళి చేసింది. ఏతా వాతా, ఏ వేషాలలో వున్నా, నిరసనలను అణచివేసే ప్రైవేటు మూకలకు ప్రభుత్వం అనేక అధికారాలు ఇచ్చింది అన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

లైంగిక దాడులు అమ్మాయిలపైనా, కొందరు అబ్బాయిలపై నా కూడా జరిగాయి. స్త్రీలను కంట్రోల్ చేసేందుకు, భయపెట్టేందుకు, లొంగదీసేందుకు లైంగిక దాడిని ఒక ఆయుధంగా వాడతారు అని మహిళలు ఎప్పటి నుండో చెబుతూనే ఉన్నారు. లైంగిక హింసను లక్ష్యంగా చేసుకుని గ్రోపింగ్, బట్టలు లాగడం, ఫొటోలు, వీడియోలు తీసి డాక్సింగ్ చేయడం, రేప్ బెదిరింపులు, బాహాటంగా చేశారు. జులైలో జరిగిన నీట్ పేపర్ల లీక్ వ్యతిరేక నిరసనల తర్వాత, మహిళా నిరసనకారులపై ఆన్‌లైన్‌లో రేప్ చేస్తామని, చంపుతాం అనే బెదిరింపులు, అసభ్యంగా మార్ఫింగ్ చేసిన ఫొటోలు, అమ్మాయిల చిరునామాలు బయటపెట్టడం వంటివి విస్తృతంగా జరిగాయి.

లైంగిక హింస ప్రయోగించడం అన్నది ఇంట్లో ఉండు, వీధుల్లోకి రాకు నువ్వు అని స్త్రీలకు చెప్పే సాధనం కూడా. నేమ్‌ప్లేట్లు లేని మహిళా కానిస్టేబు ల్స్ కూడా లైంగిక హింస చేశారు. అసలు వీళ్ళు నిజమైన పోలీసులా లేక ఏ ‘దుర్గా వాహిని’ వంటి ఆర్ఎస్ఎస్ మహిళా విభాగాలకు చెందిన వారా అనే అనుమానాలు కూడా ప్రజలలో లేకపోలేదు. ఈ మహిళా కానిస్టేబుల్స్ చాలా మంది రొమ్ములు, ప్రైవేట్ భాగాలపై కొట్టడం, ఊపిరి ఆపడం, బూతులు, రేప్ బెదిరింపులు వంటివి చేశారు. ఛాతీని నొక్కి వెనక్కి నెట్టారని, ఎస్ఎఫ్ఐ వంటి సంఘాలు, మహిళా నిరసనకారులు, జర్నలిస్టులు, న్యాయవాదులపై మగ పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం, గ్రోపింగ్ చేశారని నిరసనకారులు ఫిర్యాదు చేశారు. లైంగిక హింస ప్రయోగించడం అన్నది ఇంట్లో ఉండు, వీధుల్లోకి రాకు నువ్వు అని స్త్రీలకు చెప్పే సాధనం కూడా. నేమ్‌ప్లేట్లు లేని మహిళా కానిస్టేబుల్స్ కూడా లైంగిక హింస చేశారు. అసలు వీళ్ళు నిజమైన పోలీసులా లేక ఏ ‘దుర్గా వాహిని’ వంటి ఆర్ఎస్ఎస్ మహిళా విభాగాలకు చెందిన వారా అనే అనుమానాలు కూడా ప్రజలలో లేకపోలేదు. ఈ మహిళా కానిస్టేబుల్స్ చాలా మంది రొమ్ములు, ప్రైవేట్ భాగాలపై కొట్టడం, ఊపిరి ఆపడం, బూతులు, రేప్ బెదిరింపులు వంటివి చేశారు. విద్యార్థి సంఘాల నిరసనకారులను, మహిళలను అదుపులోకి తీసుకునేటప్పుడు మగ పోలీసులే కాదు ఆడ పోలీసులు కూడా అనుచితంగా తాకడం, కుర్తా ఎత్తడం వంటి లైంగిక అవమానాలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. పితృస్వామ్యాన్ని, నియంతృత్వాన్ని సమర్థించే ఫాసిస్టు స్త్రీలు కూడా వుంటారన్నది చరిత్రలో రుజువైన సత్యమే.

అశోకా రో యోగేంద్ర యాదవ్, ప్రశాంత్ భూషణ్ అదుపులో ఉన్నప్పుడు, ఒక పోలీసు వెనుకనుంచి వాళ్ళని అభ్యంతరకరంగా తాకాడన్న ఆరోపణలు కొన్ని మాధ్యమాల్లో వచ్చాయి. చివరికి అత్యంత హేయంగా, జుగుప్సాకరంగా, రాహుల్ గాంధీ దిష్టి బొమ్మని తయారు చేసి, దాని చుట్టూ కేరింతలు కొడుతూ ఉన్న స్త్రీల చిత్రాలు సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. ఇలాంటి ఆడవాళ్ళు కూడా ఎవరైనా నిరసనలను అదుపు చేసే నేమ్ ప్లేట్స్ లేని వాళ్ళలో కూడా వచ్చి చేరారేమో ఎవరికి తెలుసు? జర్నలిస్టులపై దాడులను ప్రెస్‌క్లబ్ ఆఫ్ ఇండియా (పిసిఐ), ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (డిఇజె), రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఇది ‘పత్రికా స్వేచ్ఛపై జరిగిన ముఠా దాడి’ అని వాళ్ళు అభివర్ణించారు.

సూర్యసేన

శనివారం, అక్టోబర్ 17, 2026

# బాలెంల గ్రామ స్టేజి వద్ద రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పి నరసింహ ఐపిఎస్

### - మార్నింగ్ వాక్ సురక్షిత ప్రాంతాల్లో చేయాలి

### - జాతీయ రహదారులపై, ఆర్ అండ్ బి రహదారులపై మార్నింగ్ వాక్ ప్రమాదం





**సూర్యాపేట రూరల్, అక్టోబర్ 16 (సూర్య సేన):** సూర్యాపేట రూరల్ పరిధి జనగామ హైవే పై బాలెంల గ్రామ స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించారు. రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో మాట్లాడినారు. గ్రామానికి చెందిన నాగరాజు, సైదులు, జానయ్య అనే ముగ్గురు వ్యక్తులు తెల్లవారు జామున రోడ్డు పై వాకింగ్ చేస్తుండగా వెనుక నుండి డీసీఎం వాహనం తలిగినది. ఈ ఘటనలో నాగరాజు, సైదులు అక్కడే మృతిచెందారు. జానయ్య ను మెరుగైన చికిచ్చ కోసం హైదరాబాద్ తరలించారు. సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నందు చేశారు, డీసీఎం డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నాడా అనేది పోలీసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని, డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థలాన్ని డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్, స్థానిక ఎస్ఐ అనిల్ రెడ్డి తో కలిసి ఎస్పి నరసింహ ఐపిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. మన ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉదయం వేళల్లో మార్నింగ్ వాక్ చేసే వారు జాతీయ రహదారులు, ఆర్అండ్బీ రహదారులు, రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై నడవకూడదని సూచించారు. మైదానాలు, పార్కులు, అందుబాటులో ఉన్న వెంచర్స్ లాంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే నడక సాగించాలని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా వాహనాల రాకపోకలను గమనించి జాగ్రత్తగా దాటాలని తెలిపారు. రహదారుల పక్కన ఉన్న గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. శీతాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెల్లవారుజామున పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రమాద సూచిక బోర్డులు, బ్లాక్ స్పాట్లు, తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు:**

**- ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.**

**- అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం మానుకోవాలి.**

**- డ్రైవింగ్ సమయంలో సెల్ఫోన్ వినియోగించకూడదు.**

**- పొగమంచు, తక్కువ వెలుతురు ఉన్నప్పుడు వేగాన్ని తగ్గించి, తగినంత దూరం పాటించాలి.**

**- అలసటగా ఉన్నప్పుడు లేదా నిద్రమత్తులో ఉన్నప్పుడు వాహనాలు నడపకూడదు.**

**- వాహన సామర్థ్యానికి మించి లోడుతో ప్రయాణించకూడదు.**

**- ఇతర వాహనదారుల తప్పిదాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలి.**

సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఎలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. రోడ్డు నిబంధనలను నిర్లక్ష్యం చేయడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. తొందరపాటు కంటే ప్రాణం ముఖ్యమని, కుటుంబ సభ్యులు మన కోసం ఎదురుచూస్తుంటారని గుర్తుంచుకుని సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన సంతోషి మాత

**భానుపురి, అక్టోబర్ 16 (సూర్య సేన):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 6వ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషి మాత అమ్మవారు శ్రీ సరస్వతి దేవి గా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ సరస్వతి మాతకు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాతలకు దీక్షా పూజలతో పాటు చండీ హోమం రుద్ర హోమం నిర్వహించారు. శ్రీ సరస్వతి మాత అలంకార భక్తులకు సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ నిర్వహించారు. మంగళ నిరాజనం మంత్రపుష్పాలతో అమ్మవారిని కీర్తి పాటలు పాడారు. మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి లలితా పారాయణం నిర్వహించారు. మూలా నక్షత్రం సరస్వతి దేవి అలంకరణ





సందర్భంగా ఉదయం అక్షరాభ్యాసములు, సాయంత్రం విద్యార్థిని విద్యార్థుల విద్య అభివృద్ధికై సరస్వతీ పూజలు నిర్వహించారు, శుక్రవారం కావడంతో ఉద్యాపన వ్రతం, ఒడిబియ్యం పోయడం, మంగళ హారతులు, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షులు బెలిదే అశోక్,సోమ శ్రీశైలం, తాళ్లపల్లి రామయ్య, ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు సభ్యులు ముదిరెడ్డి లింగారెడ్డి, బ్రాహ్మణపల్లి దేవి దత్తు అలంకరణ భక్తులు మనసాని రామమూర్తి, వేంశెట్టి మధు, సోమా ధనంజయ్ ,తంతెనపల్లి వెంకన్న, దోసపాటి ఉపేందర్ , బత్తుల దశరథ,కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, కనకరత్నం, పల్లవి, కవిత, స్వాతి, మంత్రాల పద్మ,ప్రభావతి, తులసి, కంచర్ల లీల, పాటి రమేష్ రెడ్డి, వనజ,గాయం శ్రీదేవి, తల్లాడ కృష్ణమూర్తి, చింతా వెంకన్న,గుండా సువర్ణ, శోభ, రమాదేవి,అర్చకులు అశోక్ మిత్రా, రాఘవాచార్యులు, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక పూజలు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత్ రెడ్డి దంపతి సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

### -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**హైదరాబాద్, అక్టోబర్ 16 (సూర్య సేన):** తెలంగాణలో అర్హులైన కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కేబుల్ ఛానల్ జర్నలిస్టులు,యాజమాన్యం ప్రతినిధులతో కలిసి సమాచార భవన్ లో ఐఅండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ,కేబుల్ ఛానల్ జర్నలిస్టులు స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని,అటువంటి అర్హత కలిగిన జర్నలిస్టులకు నిబంధనల ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. మారుతున్న టెక్నాలజీ మేరకు కేబుల్ టీవీలతో పాటు,కొత్త టెక్నాలజీతో నడుస్తున్న ఐపీ టీవీలను కూడా ప్రభుత్వం గుర్తించి ఐపీ టీవీలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించి, కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేబుల్, ఐపీ టీవీ చానల్స్ ప్రతినిధులు దేవేందర్ రెడ్డి, శుభాష్ గౌడ్, రవికుమార్, కుమారస్వామి, సుధాకర్ గౌడ్, బీజే రవికుమార్, భరత్ కుమార్, రాయపర్తి భానుప్రసాద్, పిట్ల ప్రతాప్, ఎం. కృష్ణ ప్రసాద్, బ్రహ్మం, గిరిబాబు, కళ్యాణ్ కుమార్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఐక్యతను చాటుతూ..

# మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీం ర్యాలీ

### -- మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఏకం కావాలి



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 16 (సూర్య సేన):** జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సమైక్యతను చాటుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్కు చెందిన ఈగల్ టీం గుజరాత్ రాష్ట్రానికి ర్యాలీగా బయలుదేరింది. ఈ ర్యాలీలో భాగంగా సూర్యాపేట జిల్లాకు చేరుకున్న ఈగల్ టీం పోలీసు బృందానికి సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనతో పాటు జాతీయ ఐక్యత, సమగ్రతను చాటడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ బృందం గుజరాత్ రాష్ట్రంలోని సబర్మతి నది తీరంలో ఈ నెల 31వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఐక్యతా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననుంది. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంతో పాటు డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రభుత్వ శాఖలు, పోలీసు యంత్రాంగం, యువత, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. డ్రగ్స్కు దూరంగా ఉండండి.. యువత భవిష్యత్తును కాపాడండి.. జాతీయ ఐక్యతను చాటండి.

# విజయదశమి శమీ పూజలకు పటేల్ రమేష్ రెడ్డికి ఆహ్వానం

### - జిల్లా పరిషత్ కార్యాలయంలో శమీ పూజల నిర్వహణ

### - ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు



**సూర్యాపేట, అక్టోబర్ 16 (సూర్య సేన):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 20న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న శమీ పూజ కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని శ్రీ సంతోషిమాత దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శుక్రవారం సూర్యాపేటలోని ఆయన నివాసంలో దేవాలయ కమిటీ ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో ఈ శమీ పూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయదశమి సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు, ఉపాధ్యక్షులు బెలిదే అశోక్, సోమ శ్రీశైలం, ఉత్సవ నిర్వాహకుడు గోపారపు రాజు, కమిటీ సభ్యుడు చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జనగణన--2027కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ

### - ప్రతి వ్యక్తి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి

### - బ్లాకుల విభజన, డిజితీటల్ విధానంపై అవగాహన



**సూర్యాపేట, అక్టోబర్ 16 (సూర్య సేన):** జనగణన--2027 రెండో దశలో భాగంగా జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఛార్జ్ క్లర్కులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి గణన గృహంలోని వ్యక్తుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, గణన బ్లాకులను పకడ్బందీగా ఏర్పాటు చేయడం, సిబ్బందికి విధులు కేటాయించడం వంటి అంశాలపై శిక్షణలో అవగాహన కల్పించారు. జనగణన మొదటి దశలో ఏర్పాటు చేసిన గృహాల జాబితా బ్లాకులను రెండో దశ జనాభా గణనకు అనుగుణంగా జనాభా గణన బ్లాకులుగా మార్చే విధానాన్ని వివరించారు. జనాభా సంఖ్య, పనిభారాన్ని పరిగణనలోకి తీసుకొని అవసరమైన ప్రాంతాల్లో ఉప గణన బ్లాకులను ఏర్పాటు చేయాలని సూచించారు. గణన సిబ్బంది, పర్యవేక్షకులకు తగిన విధంగా విధులు కేటాయించి, ప్రతి ప్రాంతం గణన పరిధిలోకి వచ్చేలా చూడాలని తెలిపారు. బ్లాకుల సరిహద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఏ ప్రాంతం లేదా ఏ వ్యక్తి వివరాలు నమోదు కాకుండా మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జనగణన--2027లో డిజిటల్ సాంకేతికత కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో మొబైల్ అనువర్తనం ద్వారా వివరాల నమోదు, సిబ్బంది సమాచారం, విధుల పురోగతి పర్యవేక్షణ, సమాచార నిర్వహణకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. సిబ్బంది వివరాలు, పనుల పురోగతిని సీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా పర్యవేక్షించే విధానాన్ని వివరించారు. డిజిటల్ విధానాలను సక్రమంగా వినియోగించడం ద్వారా సమాచార సేకరణలో ఖచ్చితత్వం, సమయపాలన మెరుగుపడతాయని పేర్కొన్నారు. జనాభా గణన ద్వారా సేకరించే ఖచ్చితమైన గణాంకాలు ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమని శిక్షణలో వివరించారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో జనగణన వివరాలు ఉపయోగపడతాయని తెలిపారు. అధికారులు, సిబ్బంది నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా జనగణన ఇన్చార్జి ఎస్లావత్ హోబాలాల్ పర్యవేక్షించగా, శిక్షకుడు జంగయ్య శిక్షణ అందించారు. జనగణన రెండో దశ విజయవంతం కావడానికి బ్లాకుల విభజన, సిబ్బందికి బాధ్యతల కేటాయింపు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ కీలకమని వారు వివరించారు.

# దుర్గమ్మ సన్నిధిలో కొప్పుల వేణారెడ్డి ప్రత్యేక పూజలు

### - ముత్యాలమ్మ బజార్లో శరన్నవరాత్రి ఉత్సవాలు

### - జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు

### - అమ్మవారిని దర్శించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 16 (సూర్య సేన):** పట్టణంలోని 25వ వార్డు ముత్యాలమ్మ బజార్లో జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు శనగాని రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్న ఉపేందర్, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు, రావుల రమేష్, షేక్ సోహెల్, కొండూరు మహేష్ పాల్గొన్నారు. అలాగే ఉత్సవ కమిటీ సభ్యులు పిట్టల మహేష్, నూకల మనోజ్ కుమార్, గుండెబోయిన మహేష్, గౌతమ్, రాము, గణేష్, సంపత్, తిరుమలేష్, మహర్షి, సందీప్, రాకేష్, యశ్వంత్, శ్యాం ప్రసాద్, సోను, జగన్, మహేష్, వర్షిత్, పండు, బన్నీ, చరణ్, సాత్విక్, చింటూ, యువరాజ్, జయంత్, సాయి, అజయ్, దుర్గాప్రసాద్, ధనుష్, శివ, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ ప్రణాళికలు

**- జూలై వరకు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి**

**- యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి**

**- అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి: కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**





సూర్యాపేట, అక్టోబర్ 16 (సూర్య సేన): ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్, ఉపాధి హామీ పనులు, వైద్య ఆరోగ్య రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సూక్ష్మస్థాయి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. రానున్న జూలై నెల వరకు ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో పరిస్థితుల్లో తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల, ఉద్యానవన, పశు సంవర్ధక, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుత వర్షపాతం, వ్యవసాయ పంటల పరిస్థితి, సాగునీరు, తాగునీరు, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, వి.బి.-జి. రామ్‌జీ ఉపాధి హామీ పనులపై ఎల్‌నినో ప్రభావాన్ని సమీక్షించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలోని 19 మండలాల్లో సాధారణంగా 572 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 438 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైందని కలెక్టర్ తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి జిల్లా వ్యాప్తంగా 719 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని వివరించారు. తిరుమలగిరి, మద్దిరాల, మఠంపల్లి, మేళ్లచెరువు మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు, తాగునీరు, వ్యవసాయ రంగాలపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రానున్న నాలుగైదు నెలల్లో తాగునీటి కొరత తలెత్తకుండా గ్రామాలు, పట్టణాల వారీగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలను అంచనా వేసి, చివరి గ్రామానికి, చివరి ఇంటికి సైతం తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్న నీటి వనరులు, పనిచేస్తున్న బోర్లు, నీటి ట్యాంకుల వివరాలను సేకరించి, అవసరమైన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ప్రజలకు నీటి లభ్యతపై అవగాహన కల్పిస్తూ, నీటిని పొదుపుగా వినియోగించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని యాసంగి సీజన్‌లో అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా ఉద్యాన పంటలు, పెసర్లు, కందులు, ఉలవలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తక్కువ నీటితో పంటలు పండించేందుకు బిందు, తుంపర సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డిసెంబర్ చివరి నాటికి ఎల్‌నినో ప్రభావం తీవ్రస్థాయికి చేరే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ అధికంగా వినియోగించే ప్రాంతాలను గుర్తించి పొదుపు చర్యలు చేపట్టాలని, విద్యుత్ సరఫరాలో నష్టాలను తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సౌర విద్యుత్, సౌర బ్యాటరీలు, సౌర మోటార్లు, సూర్య గృహ పథకం వంటి ప్రత్యామ్నాయాలపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు వి.బి.-జి. రామ్‌జీ పథకం కింద పెద్దఎత్తున నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, మున్సిపాలిటీల్లో వృథా నీటిని తిరిగి వినియోగించుకునే మార్గాలను అన్వేషించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో మ్యాజిక్ సోక్ పిట్లు, సామూహిక ఇంకుడు గుంతలు, నీటి నిల్వ నిర్మాణాలు చేపట్టి నీటి భద్రతకు అవసరమైన వనరులను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించడంతో పాటు, పనులు జరిగే ప్రాంతాల్లో తాగునీరు, ఇతర అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, దాని ఆధారంగా మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ట్రాక్టర్, వాటర్ ట్యాంకు అందుబాటులో ఉండేలా చూడాలని, లేని చోట కొత్తవి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. సమావేశానికి ముందు సంబంధిత శాఖల అధికారులు జిల్లాలో ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ పంటల పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్, తాగునీరు, నీటిపారుదల తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులను వివరించి, ప్రత్యామ్నాయ కార్యాచరణను కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శిరీష, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ ఎస్ఈ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. శిశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులను ముందుగానే గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ అధికంగా వినియోగించే ప్రాంతాలను గుర్తించి పొదుపు చర్యలు చేపట్టాలని, విద్యుత్ సరఫరాలో నష్టాలను తగ్గించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సౌర విద్యుత్, సౌర బ్యాటరీలు, సౌర మోటార్లు, సూర్య గృహ పథకం వంటి ప్రత్యామ్నాయాలపై రైతులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. భూగర్భ జలాల పెంపునకు వి.బి.-జి. రామ్‌జీ పథకం కింద పెద్దఎత్తున నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, మున్సిపాలిటీల్లో వృథా నీటిని తిరిగి వినియోగించుకునే మార్గాలను అన్వేషించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో మ్యాజిక్ సోక్ పిట్లు, సామూహిక ఇంకుడు గుంతలు, నీటి నిల్వ నిర్మాణాలు చేపట్టి నీటి భద్రతకు అవసరమైన వనరులను అభివృద్ధి చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించడంతో పాటు, పనులు జరిగే ప్రాంతాల్లో తాగునీరు, ఇతర అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ఎల్‌నినో పరిస్థితులను సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, దాని ఆధారంగా మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో ట్రాక్టర్, వాటర్ ట్యాంకు అందుబాటులో ఉండేలా చూడాలని, లేని చోట కొత్తవి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. సమావేశానికి ముందు సంబంధిత శాఖల అధికారులు జిల్లాలో ఎల్‌నినో ప్రభావం, వ్యవసాయ పంటల పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్, తాగునీరు, నీటిపారుదల తదితర అంశాలపై ప్రస్తుత పరిస్థితులను వివరించి, ప్రత్యామ్నాయ కార్యాచరణను కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శిరీష, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ ఎస్ఈ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ, ప్రజారోగ్య శాఖల అధికారులు, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ సంతోషిమాత దేవాలయం లోమున్సిపల్ కమిషనర్ ప్రత్యేక పూజలు



**సూర్యాపేట కల్చరల్, అక్టోబర్ 16 (సూర్య సేన):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి శ్రీ సంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అక్టోబర్ 20 న విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శమీ పూజ కార్యక్రమం నకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బ్రాహ్మణ ఆశీర్వచనం అందజేయగా, కమిటీ సభ్యులు సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ వెంట జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్,వెంకటేశ్వర్లు దేవాలయ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బా ప్రకాశరావు ఉత్సవ నిర్వహకులు గోపారపు రాజు, అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్' వ్యవస్థ

**హైదరాబాద్ అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** హైదరాబాద్‌లో ప్రజా రవాణాను మరింత సులువుగా, వేగంగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. సిటీలో రవాణా రద్దీని తగ్గించేందుకు మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సర్వీసులతో పాటు 'పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్' వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల లీ అసోసియేట్స్ సంస్థ ఇచ్చిన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రతిపాదిత నాలుగు కారిడార్లలో ఐటీ కారిడార్ పరిధిలోని మూడింటికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

రాయదుర్గం – కూకట్‌పల్లి కారిడార్

హైటెక్‌సిటీ – రాయదుర్గం నాలెడ్జి సిటీ కారిడార్

కొండాపూర్ – ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కారిడార్

ఈ మూడు మార్గాల్లో ప్రయాణించే వారికి ప్రయోజనం చేకూరేలా, ప్రతి కారిడార్‌కు మూడు వేర్వేరు ప్రత్యామ్నాయాలను సూచించాలని ఏజెన్సీని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాల్గో కారిడార్‌ను అసెంబ్లీ, లక్డీకాపూల్, సచివాలయం, ట్యాంక్‌బండ్ ప్రాంతాలను కలుపుతూ రూపొందించారు. అయితే, ఈ మార్గంలో కొన్ని సాంకేతిక సవాళ్లు ఉన్నందున, దీనిని రాణిగంజ్ వరకు పొడిగించే సాధ్యాసాధ్యాలపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. పీఆర్‌టీఎస్ (పాడ్ ట్యాక్సీ) నిర్మాణానికి కిలోమీటరుకు సుమారు రూ.120 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టులో రెవెన్యూ కంటే ప్రయాణికుల భద్రత, సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. పాతబస్తీతో సహా నగరంలోని నాలుగు మెట్రోరైలు కారిడార్ల కోసం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు అధికారులు జనరల్ కన్సల్టెన్సీ టెండరు గడువు మరోసారి పొడిగించారు.

# రేవంత్ రెడ్డి ఈఎంఐ ముఖ్యమంత్రి

**-ఏపీల జలపండుగ..తెలంగాణలో క్రాప్ హాలిడే**

**-ఇది కాంగ్రెస్ తెచ్చిన కరవు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** సింగరేణి నిండా కుంభకోణాలు ఉన్నాయని నేను చెప్పినా. కాంగ్రెస్ చేసిన కుంభకోణాలని ప్రజల ముందు పెడితే రేవంత్ రెడ్డి, నిన్న అడ్డగోలుగా మాట్లాడిండు. నువ్వు ఉత్తరం రాస్తే నేను విచారణకు ఆదేశిస్తా అన్నాడు. మీడియా ముందు మాట్లాడుడు కాదు, దమ్ముంటే సింగరేణి కుంభకోణం పైన ప్రతిపాదిత విదేశీ బొగ్గు కొనుగోళ్లపైన విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. శుక్రవారం అయన తెలంగాణ భవన్ లో నిర్వహించిన నర్సంపేట నియోజక వర్గ సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ మాట్లాడుతూ ఆఅంశంలోనే కాదు, దమ్ముంటే నువ్వు చేసిన అక్రమాలపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణకి ఆదేశించు. నీ బావమరిది సింగరేణిలో కొల్లగొట్టిన రూ. 10వేల కోట్ల కుంభకోణంపై విచారణ వెయ్యి. సింగరేణిలో నువ్వు చేసిన సోలార్ పవర్ కుంభకోణం బయటపెడతా. సింగరేణిని బొందపెట్టి ఇప్పుడు 70 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిన సింగరేణిని కాదని విదేశీ బొగ్గు తేవడానికి కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంట్ పోకుండా అండగానిలబడింది సింగరేణి. ఇప్పుడు అదే సింగరేణిని బద్నామ్ చేస్తున్నాడు రేవంత్ రెడ్డి. సంక్షోభంలోకి నెట్టిన తర్వాత ఇప్పుడు ముఖ్యమంత్రి బొగ్గు తేవాలి, కరెంట్ కొనాలి అని అంతా ఆగమైనంక చెబుతున్నాడు. సింగరేణి బొగ్గు వద్దు, భారతదేశంలో ఉండే బొగ్గు వద్దని అంటున్న ముఖ్యమంత్రి విదేశీ బొగ్గు కావాలి అంటున్నాడు. ఆస్ట్రేలియా నుంచి బొగ్గు కొంటే కమిషన్లు వస్తాయి. సింగరేణిలో 3,800కి టన్నుకి దొరికే బొగ్గు, విదేశాలలో అయితే 10, 12 వేలు వస్తాయి కాబట్టి అక్కడ కమిషన్లు కొట్టడం కోసమే ఈ కుట్ర చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి ఈఎంఐ ముఖ్యమంత్రి. ఈఎంఐ కట్టకుంటే ఈయన పదవి పోతుంది. కాబట్టే ఇప్పుడు బొగ్గు పేరుతో స్కామ్ చేసి ముడుపులు కట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. కాంగ్రెస్ కి కట్టే ఈఎంఐల కోసమే ఇక్కడ ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ఉన్నాడు. ఈ రికవరీ ఏజెంట్ లాంటి ఈ ఏఐసీసీ జనరల్ సెక్రటరీకి రేవంత్ రెడ్డి కమిషన్లు కట్టకుంటే ఆయన పదవిని గుంజి పడేస్తాడు. రేవంత్ రెడ్డి పదవి రెన్యువల్ కాదు. రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు అందరిని మోసం చేస్తున్నాడు. సింగరేణి భుజం మీద తుపాకీ పెట్టి టెండర్లు, కమిషన్లు లెక్కలు వేసుకుంటున్నాడు. సింగరేణిలో ఉత్పత్తి తగ్గించిండు. అందుకే ఈరోజు కరెంట్ ఉత్పత్తి కేంద్రాల దగ్గర బొగ్గు లేదు. సింగరేణికి రూ. 60వేల కోట్ల బాకీలు పెండింగ్ లో పెట్టి బొగ్గు ఇవ్వడం లేదని బద్నామ్ చేస్తున్నాడు. కరెంట్ సరఫరా వ్యవస్థను పండబెట్టి ఇప్పుడు రేవంత్ రెడ్డి కొందామంటే కరెంట్ లేదని అబద్ధాలు చెబుతున్నాడు. ఒకనాడు



24 గంటల కరెంట్ వచ్చిన తెలంగాణలో ఇప్పుడు కరెంట్ ఎందుకు లేదు? కరెంట్ కొనుగోలు కోసం ఛత్తీస్ ఘడ్ తో ఒప్పందం చేసుకుంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాన్ని కుంభకోణం అన్నాడు. ఇప్పుడేమో కొందామంటే కరెంట్ లేదు అని చెబుతున్నాడు. 3 రూపాయల 90 పైసలకు అప్పుడు మేము కొంటే కుంభకోణం. అయితే, ఇప్పుడు 15 రూపాయలు పెట్టి కొనాలని చూస్తున్న కాంగ్రెస్ తీరుని ఏమనాలి? కరెంట్ కొనుగోళ్లపైన కుంభకోణం అంటూ ఒక కమిషన్ వేసిండు. బద్నాం చేయడానికి కుట్ర చేసిండు. రాష్ట్రంలో 30 లక్షల కరెంట్ పంపు సెట్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకి కరెంట్ కావాలి, తెలంగాణ రైతులకు కరెంట్ ఇయ్యాలి. విద్యుత్ పై ఆధారపడిన కుటీర పరిశ్రమలు, పరిశ్రమలకు విద్యుత్ ఇవ్వాలి. అందుకే ఆనాడు అన్ని ప్రయత్నాలు చేసి 24 గంటల కరెంట్ ఇచ్చాము. కానీ కాంగ్రెస్ రాగానే కరెంట్ కోతలు వచ్చాయి. రేవంత్ రెడ్డి 1000 టీఎంసీల నీళ్లను సముద్రంలో వదిలిపెట్టిండు. ఇప్పటిదాకా సాగునీటి పైన, కరువు పరిస్థితుల పైన స్పందించకుండా కాలం వెళ్ళిపోయినాక ఇప్పుడు నాటకాలు చేస్తున్నాడు. ఆరు నెలల ముందే కాళేశ్వరం నుంచి నీళ్లు ఎత్తిపోయాలని మా పార్టీ తరపున విజ్ఞప్తి చేశాము. కాళేశ్వరం ప్రాజెక్టులో వృథాగా కిందికి పోతున్న నీళ్లను అక్కడి దాకా పర్యటించి ప్రభుత్వానికి ప్రజలకు చూపించాము. కానీ కాళేశ్వరం ప్రాజెక్టును ఉపయోగిస్తే ఇన్ని సంవత్సరాలు తాను చేసిన దొంగ మాటలు ప్రజలకు ముందు తేలిపోతుందని రేవంత్ రెడ్డి నీళ్లు ఎత్తి పోయలేదు. వృథాగా కిందికి పోయిన నీళ్లు ఎత్తి పోయకుండా ఇప్పుడు ఎల్ నినో పేరుతో చేతులెత్తేసిండు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తమంటే రేవంత్ రెడ్డి ఎత్తలేదు. ఉన్న నీళ్లు కిందికి పోయాయి, రాష్ట్రంలో ఉన్న పంటలు ఎండిపోతున్నాయి, తాగునీటికి సాగునీటికి కొరత మొదలయ్యింది. ఇప్పుడు ఎల్ నినో వచ్చింది నేనేం చేసానని రేవంత్ రెడ్డి చేతులెత్తేస్తున్నాడు. ఇదే ఎల్ నినో దేశమంతా ఉంది, పక్కనున్న ఆంధ్రప్రదేశ్ లో కర్ణాటకలో కూడా ఉంది. కానీ ఆంధ్రాలో అక్కడ ముఖ్యమంత్రి జలపండగ చేస్తున్నాడు. 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పం దాకా నీళ్లు తీసుకుపోయిండు. 400 టీఎంసీలను పట్టిసీమ పంపుతో ఎత్తిపోస్తున్నాడు.

# రబీ సాగుపై నీలినీడలు..!



**హైదరాబాద్ అక్టోబర్, 16 (సూర్యసేన ప్రతినిధి):** ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే అన్నదాతలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. ఈ సమయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు అనూహ్యంగా మారాయి. ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు సరిగ్గా కురవలేదు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటాయి. గత ఏడాది 92 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇందులో వరి పంట ఏప్రిల్ వరకు 65 లక్షల ఎకరాలకు చేరింది. పౌర సరఫరాల శాఖ 40 లక్షల టన్నుల ధాన్యం సేకరించింది. ప్రస్తుత వానాకాలంలో కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ఇందులో వరి విస్తీర్ణం 57 లక్షల ఎకరాలకు పరిమితమైంది. ప్రభుత్వం ఆరుతడి పంటలు వేయాలని ముందే హెచ్చరించింది. అయినా రైతులు బోరుబావుల మీద ఆశలతో పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు చేతికి వచ్చే దశలో నీరు అందక పంటలు ఎండుముఖం పట్టాయి. రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు తెచ్చి పంటలను కాపాడుకోవడానికి పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. యాసంగి సీజన్ రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతాంగానికి అతిపెద్ద సవాలుగా మారుతోంది. ఎల్ నినో ఎఫెక్ట్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. దీనికి తోడు వేసవి కాలం కూడా తోడైతే పరిస్థితి మరింత దిగజారిపోతుంది. రబీ సాగు పూర్తిగా బోరుబావుల మీదనే ఆధారపడి ఉంటుంది. భూగర్భ జలాలు పడిపోవడం వల్ల బోర్లు సరిగ్గా పనిచేయడం లేదు. విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపివేయాలని చెప్పారు. ఓపెన్ మార్కెట్లో కొందామన్నా కరెంటు దొరకని పరిస్థితి ఏర్పడింది. పరోక్షంగా కోతలు తప్పవనే సంకేతాలు రావడంతో అన్నదాతల్లో ఆందోళన పెరిగింది. గత యాసంగితో పోలిస్తే ఈసారి సాగు విస్తీర్ణం భారీగా తగ్గే అవకాశం ఉంది. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఈసారి రబీలో 50 లేదా 60 లక్షల ఎకరాలకు మించి సాగు జరిగే అవకాశం కనిపించడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రబీ సాగు క్రాప్ హాలీడే వైపు వెళ్తుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఖరీఫ్‌లో పంటలు వేసి ఆర్థికంగా నష్టపోయిన రైతులు అప్పులపాలయ్యారు. ఇప్పుడు మళ్లీ యాసంగిలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరి దగ్గరా డబ్బులు లేవు. బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ప్రైవేట్ అప్పులు చేస్తే వడ్డీలు కట్టలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో స్వచ్ఛందంగా క్రాప్ హాలీడే ప్రకటించాలా లేక ప్రభుత్వం చెప్పినట్లు ఆరుతడి పంటలు వేయాలా అని ఆలోచిస్తున్నారు. కూరగాయలు పండించినా మార్కెట్లో సరైన గిట్టుబాటు ధర దొరుకుతుందనే నమ్మకం లేదు. మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం రైతులను మరింత కలవరపెడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త ప్రణాళికలు రచిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. అధికారులు మాత్రం కేవలం వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని పదే పదే సూచిస్తున్నారు. కానీ రైతులు మాత్రం పెట్టుబడి భద్రత లేక వెనుకంజ వేస్తున్నారు. సాగునీటి సమస్యతో పాటు రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చనుంది. రిజర్వాయర్లలో నిల్వ ఉన్న నీరు సరిపోతుందా లేదా అనే సందేహం అధికారుల్లో నెలకొంది. గ్రామాలకు, పట్టణాలకు తాగునీరు అందించడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారుతోంది. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన ముగించుకుని రాగానే ఈ అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారు. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటిస్తారోనని రైతులు చూస్తున్నారు. విద్యుత్ కోతలు లేకుండా చూస్తామని హామీ ఇస్తేనే రైతులు ముందుకు వస్తారు. లేదంటే సాగుకు దూరంగా ఉండటమే మేలని భావిస్తున్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల కేవలం వ్యవసాయ రంగం మాత్రమే కాకుండా అనుబంధ రంగాలు కూడా దెబ్బతిన్నాయి. పాల ఉత్పత్తి తగ్గిపోవడం, పశువులకు దాణా దొరకకపోవడం రైతులను కృంగదీస్తోంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ఈ క్లిష్ట పరిస్థితిని ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది, రైతులకు ఏవిధంగా భరోసా ఇస్తుంది అనేది రానున్న కాలంలో తేలనున్న ప్రధానమైన అంశం. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి సమగ్రమైన కార్యాచరణ అవసరం. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సహాయం అందించాలి. గతంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఎకరానికి 20 వేల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించి పగటిపూటే 9 గంటల విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నారు. లేదంటే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగే అవకాశం ఉంది. ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను ప్రోత్సహించి నీటిని వృథా కాకుండా చూడాలి.

# చక్కెర నిల్వలపై కేంద్రం కొత్త నిబంధనలు....



రాబోయే పండుగల సీజన్‌లో చక్కెర కృత్రిమ కొరతను నివారించి, వినియోగదారులకు అందుబాటు ధరల్లో చక్కెర లభించేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పంపిణీ మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఈ కొత్త నిబంధనలు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి వచ్చి నవంబర్ 30 వరకు కొనసాగనున్నాయి. ఈ కొత్త ఉత్తర్వుల ప్రకారం..

చక్కెర వ్యాపారులు, డీలర్లు గరిష్టంగా 1,000 క్వింటాళ్ల నిల్వలను మాత్రమే కలిగి ఉండాలి. అలాగే తాము కొనుగోలు చేసిన సరుకును 15 రోజుల వ్యవధిలోనే మార్కెట్‌లో విక్రయించాల్సి ఉంటుంది. అంతకుముందు ఆగస్టులో ఈ పరిమితి 4,000 క్వింటాళ్లు (30 రోజులు) కాగా, సెప్టెంబర్‌లో 2,000 క్వింటాళ్లకు తగ్గించారు. ఇప్పుడు దీనిని మరింత కఠినతరం చేస్తూ 1,000 క్వింటాళ్లకు కుదించారు. అయితే, భౌగోళిక రవాణా ఇబ్బందులు, సుదూర ప్రాంతాల సరఫరా అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోల్‌కతా, దాని పరిసర మెట్రో ప్రాంతాలతో పాటు అసోం రవాణా మార్గాలకు ఈ నిబంధనలో ప్రత్యేక మినహాయింపునిచ్చారు. అక్కడ వ్యాపారులు గరిష్టంగా 2,000 క్వింటాళ్ల వరకు సరుకును నిల్వ చేసుకునేందుకు కేంద్రం అనుమతించింది. వ్యాపారులు భారీగా చక్కెరను నిల్వ చేసి సరుకు కొరత సృష్టించకుండా నిరోధించడం, మిల్లుల నుంచి మార్కెట్‌కు చక్కెర సరఫరా వేగవంతం చేయడం ఈ చర్య ప్రధాన ఉద్దేశం. దసరా, దీపావళి పండుగల వేళ తీపి పదార్థాల తయారీకి చక్కెర వినియోగం విపరీతంగా పెరుగుతుంది. ఇటీవల ఎక్స్-మిల్ ధరకు తోడు రిటైల్ మార్కెట్‌లో ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్న తరుణంలో, వ్యాపారులు ఈ ప్రయోజనాన్ని నేరుగా వినియోగదారులకు అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. తద్వారా పండుగల వేళ ప్రజలపై అదనపు భారం పడకుండా చూడాలని కేంద్రం భావిస్తోంది.

## ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ప్రభుత్వ రంగ ఐడీబీఐ బ్యాంక్‌లో 60.72 శాతం వాటాను కెనడాకు చెందిన 'ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్' సంస్థకు రూ. 52,878 కోట్లకు విక్రయించే ప్రతిపాదనకు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో ఎయిర్ ఇండియా తర్వాత దేశంలోనే అతిపెద్ద ప్రైవేటీకరణగా ఇది నిలిచింది. ఇందులో భాగంగా ప్రభుత్వం వద్ద ఉన్న 30.48 శాతం, ఎల్‌ఐసీ వద్ద ఉన్న 30.24 శాతం ఈక్విటీ వాటాలు ఫెయిర్‌ఫాక్స్ చేతికి వెళ్లనున్నాయి. ప్రభుత్వం, ఎల్‌ఐసీ కలిసి ఉమ్మడిగా 34 శాతం మైనారిటీ వాటాను కలిగి ఉంటాయి. దేశ ఆర్థిక రంగ చరిత్రలోనే రికార్డు స్థాయి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ)గా నమోదు కానున్న ఈ ఒప్పందం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పూర్తవుతుందని దీపమ్ కార్యదర్శి అరుణిష్ చావ్లా స్పష్టం చేశారు.

నియంత్రణ సంస్థల ఆమోదాలు లభించిన అనంతరం ఫెయిర్‌ఫాక్స్ మైనారిటీ ఇన్వెస్టర్లకు ఓపెన్ ఆఫర్ ఇవ్వడంతో పాటు నిబంధనల ప్రకారం రెండేళ్లలోపు తమ వద్ద ఉన్న సీఎస్‌బీ బ్యాంక్ వాటాలను ఐడీబీఐలో విలీనం చేయడం లేదా ఉపసంహరించుకోవడం చేయాల్సి ఉంటుంది.




## చమురు ధరలకు మళ్లీ రెక్కలు!




మరోసారి చమురు ధరలు భయపెడుతున్నాయి.. పశ్చిమ ఆసియాలో తీవ్రతరం అవుతున్న దాడులు అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో ఆందోళనలను పెంచుతున్నాయి. సౌదీ అరేబియాలోని ఇంధన వనరులపై దాడుల ముప్పు, హోర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణాపై నెలకొన్న అనిశ్చితి.. ముడి చమురు ధరలపై ప్రభావం చూపుతున్నాయి. అక్టోబర్ 14న బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 106.58 డాలర్ల వద్ద, అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ 94.94 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.. దీంతో, ఆందోళన మొదలైంది.. యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు సౌదీ అరేబియా చమురు సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారన్న నివేదికలు ఇంధన మార్కెట్‌ను కలవరపెడుతున్నాయి. అక్టోబర్ 13న సౌదీ అరేబియాలోని ధహ్రాన్‌లో ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు, సహజ వాయువు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన పరిపాలనా భవనంపై అనుమానిత దాడి జరగడంతో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించినట్లుగా తెలుస్తోంది.. ప్రపంచంలోని ప్రధాన చమురు ఉత్పత్తిదారుల్లో సౌదీ అరేబియా ఒకటి. ఆ దేశంలోని చమురు ఉత్పత్తి, నిల్వ, ఎగుమతి మౌలిక సదుపాయాలకు అంతరాయం కలిగితే అంతర్జాతీయ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. వాస్తవంగా సరఫరా తగ్గకపోయినా, భవిష్యత్తులో ఉత్పత్తి లేదా ఎగుమతులు నిలిచిపోవచ్చనే భయాలు ధరల పెరుగుదలకు కారణమవుతాయి. అందుకే మార్కెట్‌లో వ్యాపారులు భౌగోళిక రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.

ప్రపంచ చమురు రవాణాలో హోర్మూజ్ జలసంధి అత్యంత కీలకమైన సముద్ర మార్గం. ఈ మార్గం ద్వారా జరిగే చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడితే అంతర్జాతీయ సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. నౌకలపై దాడులు, ట్యాంకర్ల రాకపోకలపై అనిశ్చితి, సముద్ర మార్గాల భద్రతపై ఆందోళనలు ఇప్పటికే మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నెల ప్రారంభంలో ట్యాంకర్లపై జరిగిన దాడుల కారణంగా ఈ మార్గంలో చమురు రవాణా ప్రభావితమైనట్లు రాయిటర్స్ నివేదించింది. హోర్మూజ్ మార్గంలో ఉద్రిక్తతలు మరింత పెరిగితే చమురు రవాణాలో జాప్యం జరగవచ్చు. అంతేకాకుండా నౌకల బీమా, రవాణా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఈ అదనపు వ్యయాలు కొనుగోలుదారులపై భారం మోపి, అంతర్జాతీయ చమురు ధరలను మరింత పెంచవచ్చు. ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు ఏ దిశగా వెళ్తాయనేది ఇతర ఉత్పత్తిదారుల నుంచి అందుబాటులోకి వచ్చే అదనపు సరఫరాలపై కూడా ఆధారపడి ఉంటుంది. రష్యా నుంచి డీజిల్ ఎగుమతులు పెరిగే అవకాశం ఇంధన మార్కెట్‌కు కొంత ఉపశమనం కలిగించవచ్చు. అయితే, డీజిల్ సరఫరా పెరగడం వల్ల పశ్చిమ ఆసియాలో ముడి చమురు సరఫరాకు సంబంధించిన ఆందోళనలు పూర్తిగా తొలగిపోతాయని చెప్పలేం. చమురు ఉత్పత్తి కొనసాగుతున్నప్పటికీ, భద్రతాపరమైన సమస్యల కారణంగా నౌకల ద్వారా రవాణా జరగకపోతే వినియోగదారులకు అందుబాటులో ఉండే సరఫరా తగ్గవచ్చు. అందువల్ల మార్కెట్ వర్గాలు ఉత్పత్తి గణాంకాలతో పాటు సముద్ర మార్గాల పరిస్థితి, ఎగుమతుల్లో అంతరాయాలు, అదనపు సరఫరాల లభ్యతపై దృష్టి సారిస్తున్నాయి.

భారతదేశం తన ఇంధన అవసరాల కోసం దిగుమతి చేసుకునే ముడి చమురుపై గణనీయంగా ఆధారపడుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఎక్కువ కాలం పాటు అధిక స్థాయిలో కొనసాగితే దేశ చమురు దిగుమతి బిల్లు పెరిగే అవకాశం ఉంది. అయితే, అంతర్జాతీయ ధరలు పెరిగినంత మాత్రాన దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే పెరుగుతాయని చెప్పలేం. దేశీయ ఇంధన ధరలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు, చమురు మార్కెటింగ్ కంపెనీల నిర్ణయాలు, ముడి చమురు కొనుగోలు ఖర్చులు తదితర అంశాలు ప్రభావం చూపుతాయి.

అంతర్జాతీయ ధరలు ఎక్కువ కాలం అధికంగా ఉంటే చమురు కంపెనీల వ్యయాలు పెరిగే అవకాశం ఉంది. రవాణా ఖర్చులు పెరిగితే సరుకుల పంపిణీ, తయారీ రంగాలపై కూడా ప్రభావం పడవచ్చు. తద్వారా నిత్యావసర వస్తువులు, ఇతర సేవల ధరలపై ఒత్తిడి ఏర్పడే ప్రమాదం ఉంది. ముడి చమురు ధరల పెరుగుదల భారతదేశ వాణిజ్య సమతుల్యతపైనా ప్రభావం చూపవచ్చు.

చమురు దిగుమతుల కోసం ఎక్కువ డాలర్లు చెల్లించాల్సి వస్తే విదేశీ కరెన్సీకి డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఇది రూపాయిపై ఒత్తిడిని పెంచవచ్చు. అయితే, రూపాయి మారకం విలువపై ఇతర అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు కూడా ప్రభావం చూపుతాయి. అధిక చమురు ధరలు రవాణా, ఉత్పత్తి వ్యయాలను పెంచి ద్రవ్యోల్బణ అంచనాలపై ప్రభావం చూపవచ్చు.

## నెట్‌ఫ్లిక్స్ లో 1000 మంది ఉద్యోగుల తొలగింపు!




ప్రముఖ ఓటిటి దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ తమ గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 6 శాతం మందిని, అంటే సుమారు 1,000 మంది ఉద్యోగులను తొలగిస్తోంది. తీవ్రమైన పోటీ, ఆదాయ వృద్ధి మందగించడం వల్ల వ్యయ నియంత్రణలో భాగంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. కంపెనీలో పనిచేస్తున్న మొత్తం సిబ్బందిలో దాదాపు 6 శాతం మందిని, అంటే సుమారు 1,000 మంది ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది. 2022 తర్వాత నెట్‌ఫ్లిక్స్ చేపడుతున్న అతిపెద్ద లేఆఫ్ రౌండ్ ఇదే కావడం గమనార్హం. కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు గ్రెగ్ పీటర్స్, టెడ్ సరండోస్ ఉద్యోగులకు పంపిన ఇమెయిల్ ఆధారంగా ఈ సమాచారం బయటకు వచ్చింది. ఈ ఉద్యోగ కోతలు ప్రధానంగా ప్రొడక్ట్, టెక్నాలజీ, లీగల్, హ్యూమన్ రిసోర్సెస్ టీమ్‌లపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గత ఏడాది చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్‌లో దాదాపు 16,000 మంది పూర్తిస్థాయి ఉద్యోగులు పనిచేస్తున్నారు.కేవలం చందాల పైనే ఆధారపడకుండా నెట్‌ఫ్లిక్స్ ఇటీవల ప్రకటనలు, లైవ్ స్ట్రీమింగ్, గేమింగ్ విభాగాల్లోకి భారీగా పెట్టుబడులు మళ్లించింది. అయితే గ్లోబల్ స్ట్రీమింగ్ మార్కెట్‌లో పోటీ తీవ్రమవ్వడం, వ్యూవర్ ఎంగేజ్?మెంట్ ఆశించిన స్థాయిలో పెరగకపోవడంతో కంపెనీ ఆదాయ వృద్ధిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి వీడియో పాడ్‌కాస్ట్‌లు, యూట్యూబ్ క్రియేటర్ల షోలు, లైవ్ స్పోర్ట్స్ ఈవెంట్లతో పాటు ప్రత్యక్ష టీవీ ఛానెళ్లను కూడా తీసుకొచ్చేందుకు నెట్‌ఫ్లిక్స్ ప్రయత్నాలు చేస్తోంది. ఫ్రాన్స్‌లోని ప్రముఖ బ్రాడ్‌కాస్టర్ టీఎఫ్1 తో ఒప్పందం కుదుర్చుకుని అక్కడ లైవ్ ఛానెళ్లను అందుబాటులోకి తెచ్చింది. 2026 ప్రథమార్థంలో నెట్‌ఫ్లిక్స్ వినియోగదారులు దాదాపు 97 బిలియన్ గంటల కంటెంట్‌ను వీక్షించారు. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2 శాతం మాత్రమే పెరుగుదల కావడం గమనార్హం..! మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న విలీనాలు నెట్‌ఫ్లిక్స్‌కు కొత్త సవాళ్లను విసురుతున్నాయి. ఈ ఏడాది ప్రారంభంలో వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ కొనుగోలు రేసులో పారామౌంట్ స్కైడాన్స్ చేతిలో నెట్‌ఫ్లిక్స్ ఓటమి పాలైంది. పారామౌంట్ సంస్థ 110 బిలియన్ డాలర్ల విలువైన విలీనాన్ని పూర్తి చేసి బహుళ స్టూడియోలతో అతిపెద్ద మీడియా గ్రూప్‌గా అవతరించింది. ఇది నెట్‌ఫ్లిక్స్ బిజినెస్ మోడల్‌పై అదనపు భారాన్ని పెంచింది. గత 12 నెలల కాలంలో నెట్‌ఫ్లిక్స్ షేర్లు దాదాపు 40 శాతానికి పైగా నష్టపోయాయి. అయితే అమెరికాలో నెట్‌ఫ్లిక్స్ చందాదారులు ప్లాన్ రద్దు చేసుకునే రేటు కేవలం 2 శాతంగానే ఉంటూ, ఇతర స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లతో పోలిస్తే అత్యల్పంగా నమోదవ్వడం విశేషం. కాగా, కేవలం నెట్‌ఫ్లిక్స్ మాత్రమే కాకుండా టెక్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల్లోని అగ్రగామి సంస్థలైన డిస్నీ, అమెజాన్ కూడా వ్యయాలను తగ్గించుకునే క్రమంలో గడచిన కొన్ని నెలల్లో వేలాది మంది ఉద్యోగులను తొలగించాయి.

## 100 బిలియన్ డాలర్ల మార్కు దాటిన చైనాతో భారత్ వాణిజ్య లోటు...



చైనాతో భారత ద్వైపాక్షిక వాణిజ్యం వేగంగా పెరుగుతున్నప్పటికీ, వాణిజ్య లోటు మాత్రం 100 బిలియన్ల మార్కును దాటిపోయింది. చైనా కస్టమ్స్ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో (జనవరి- సెప్టెంబర్) భారత్-చైనాల మొత్తం వ్యాపారం 25.4 శాతం పెరిగి 144.45 బిలియన్ డాలర్ల(రూ. 13.76 లక్షల కోట్ల)కు చేరగా, ఇందులో భారత వాణిజ్య లోటు గతేడాదితో పోలిస్తే 20.7 శాతం పెరిగి 105.93 బిలియన్ డాలర్ల(రూ. 10.01 లక్షల కోట్ల) రికార్డు స్థాయికి ఎగబాకింది. ఇదే సమయంలో చైనాకు భారత ఎగుమతులు 40.7 శాతం పెరిగి 19.26 బిలియన్ డాలర్ల(రూ. 1.83 లక్షల కోట్ల)కు చేరినప్పటికీ, మన దేశ తయారీ రంగానికి అవసరమైన ఎలక్ట్రానిక్స్, యంత్రాలు, రసాయనాల కోసం చైనా నుంచి ఏకంగా 125.19 బిలియన్ డాలర్ల(రూ. 11.93 లక్షల కోట్లతో 23.3 శాతం ఎక్కువగా దిగుమతులు చేసుకోవడం వాణిజ్య లోటును విపరీతంగా పెంచేసింది. భారత్ నుంచి ఖనిజాలు, ఇంధనాలు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు సాగుతున్నప్పటికీ, మన ఐటీ, ఫార్మా ఉత్పత్తులకు చైనా తన మార్కెట్ తలుపులు తెరవకపోవడమే ఈ భారీ వ్యత్యాసానికి ప్రధాన కారణమని ఆర్థిక విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

## రిలయన్స్ క్యాంపా డ్రింక్స్‌కు ఢిల్లీ హైకోర్టు బిగ్ రిలీఫ్




ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలికంగా పెద్ద ఊరట లభించింది. తమ 'క్యాంపా' ఉత్పత్తులను 'ఎనర్జీ డ్రింక్స్' పేరుతో మార్కెట్‌లో విక్రయించడం కొనసాగించడానికి కోర్టు అనుమతినిచ్చింది. భారత ఆహార భద్రతా మండలి (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ అక్టోబర్ 1న పిటిషన్ దాఖలు చేసింది.

ఈ కేసును విచారించిన హైకోర్టు, రిలయన్స్‌పై చర్యలు తీసుకునే ముందు ఎందుకు ముందస్తు నోటీసు ఇవ్వలేదని ఎఫ్ఎస్ఎస్ఏఐని ప్రశ్నించింది. అలాగే తన తప్పును దిద్దుకోవడానికి సమయం ఉందని వ్యాఖ్యానించిన కోర్టు, తదుపరి విచారణను నవంబర్ 5కి వాయిదా వేసింది. ఇదే అంశంపై పెప్సికో, మాన్‌స్టర్ బెవరేజ్ వంటి దిగ్గజ కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్లను కూడా అదే రోజున విచారించనుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ తీసుకున్న నిర్ణయం వల్ల తమ వ్యాపారానికి భారీ నష్టం వాటిల్లిందని రిలయన్స్ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. మార్కెట్‌లో ఎనర్జీ డ్రింక్ అని ముద్రించిన 16.8 కోట్ల క్యాన్లు, 1.2 కోట్ల బాటిళ్ల స్టాక్ నిలిచిపోవడంతో పాటు మరో 7.6 కోట్ల ప్యాకేజింగ్ మెటీరియల్ వృథా అయ్యే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది.

## వంటగదికి దూరంగా రానా సతీమణి..

# అత్తమ్మ వంటపై ఆసక్తికర వ్యాఖ్యలు వైరల్!



స్టార్ హీరోల వ్యక్తిగత జీవితాలపై ప్రేక్షకుల్లో ఎప్పుడూ ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. ముఖ్యంగా వారి కుటుంబ జీవితం, రోజువారీ అలవాట్లు, ఇంటి సంస్కృతి వంటి విషయాలు బయటకు వస్తే అవి వెంటనే చర్చనీయాంశంగా మారిపోతాయి. తాజాగా హీరో రానా దగ్గుపాటి భార్య మిహికా బజాజ్ గురించి వెలుగులోకి వచ్చిన కొన్ని ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వ్యాపార కుటుంబానికి చెందిన మిహీక బజాజ్ ఓ సక్సెస్‌ఫుల్ ఎంటర్‌ప్రెన్యూర్. ఆమె నిర్వహిస్తున్న అనే ఈవెంట్ మేనేజ్‌మెంట్ మరియు డెకర్ సంస్థ ద్వారా మంచి గుర్తింపు సంపాదించారు. క్రియేటివిటీ, బిజినెస్ మైండ్‌తో ఆమె తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరుచుకున్నారు. అయితే ప్రొఫెషనల్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత జీవితంలో మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆమె ప్రత్యేకత. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మిహీక తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. పెళ్లికి ముందు అప్పుడప్పుడు వంట చేసేదాన్నని చెప్పిన ఆమె, పెళ్లి తర్వాత మాత్రం కిచెన్ వైపు వెళ్లాల్సిన అవసరం రాలేదని నవ్వుతూ వెల్లడించారు. దీనికి కారణం తన అత్తమ్మ వంట ప్రతిభ అని పేర్కొన్నారు. "అమ్మ చాలా బాగా వంట చేస్తారు" అని చెప్పిన ఆమె, అత్తమ్మను 'అమ్మ' అని పిలుస్తానని చెప్పడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ వ్యాఖ్యలు చూస్తే ఆమెకు అత్తమామలతో ఉన్న అనుబంధం ఎంత బలంగా ఉందో స్పష్టమవుతోంది.

ఇంకావంటల విషయానికి వస్తే, తనఅత్తమ్మ చేసిన మటన్ కర్రీ తనకు ఎంతో ఇష్టమని మిహీక తెలిపారు. తన జీవితంలో అంత రుచిగా మటన్ ఎప్పుడూ తినలేదని చెప్పడం విశేషం. సాధారణంగా సెలబ్రిటీ లు ఫిట్‌నెస్, డైట్‌లపై దృష్టి పెట్టే ఈ కాలంలో, ఇలాంటి హోమ్ ఫుడ్‌పై ఆమె చూపిన ప్రేమ అభిమానుల్లో ఆసక్తి కలిగిస్తోంది. గ్లామర్ ప్రపంచంలో ఉన్నప్పటికీ, కుటుంబ విలువలు, అనుబంధాలకు ప్రాధా న్యం ఇస్తున్న జంటగా రానా-మిహీక నిలుస్తున్నారు. వారి దాంపత్య జీవితం కేవలం స్టార్డమ్‌కే పరిమితం కాకుండా, సాదాసీదా కుటుంబ జీవనశైలిని ప్రతిబింబిస్తోందని చెప్పాలి.

# ప్రియుడి దర్శకత్వంలో సినిమా?



సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటుంది అగ్ర కథానాయిక శ్రద్ధాకపూర్. వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుంటూ పాత్రల పరంగా కొత్తదనానికి అధిక ప్రాధాన్యతనిస్తుంది. ప్రస్తుతం ఆమె మహారాష్ట్ర నృత్య కళాకారిణి విఠాబాయి బయోపిక్ 'ఈతా'లో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ భామ హిందీలో మరో భారీ ప్రాజెక్ట్‌ను అంగీకరించింది. అమీర్‌ఖాన్ హీరోగా నటించే ఈ చిత్రాన్ని భారత్ పే మనీ రూపకర్త అశ్నీర్ గ్రోవర్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించబోతున్నారు. విశేషమేమిటంటే.. శ్రద్ధాకపూర్ ప్రియుడిగా ప్రచారంలో ఉన్న ప్రముఖ దర్శకుడు, రచయిత రాహుల్ మోడీ ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వంతో పాటు నిర్మాణ బాధ్యతల్ని కూడా రాహుల్ మోడీ తీసుకున్నారు. శ్రద్ధాకపూర్ కథానాయికగా నటించిన 'తూ ఝూఠీ మే మక్కర్' చిత్రానికి రాహుల్ మోడీ రచయితగా పనిచేశారు. ఆ సినిమా షూటింగ్ సమయంలో ఏర్పడిన పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని తెలిసింది. గత రెండేళ్లుగా రాహుల్ మోడీతో శ్రద్ధాకపూర్ ప్రేమలో ఉందని బాలీవుడ్ టాక్. ప్రియుడి దర్శకత్వంలో సినిమా కావడంతో శ్రద్ధాకపూర్ ఈ సినిమాకు వెంటనే అంగీకరించిందని సమాచారం. త్వరలో ఈ చిత్రం సెట్స్‌మీదకు వెళ్లనుంది.

# కేసీఆర్‌ని పొగుడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మధుప్రియ సంచలన వ్యాఖ్యలు..



తెలంగాణ జానపద గీతాలకు ప్రాణం పోసిన గాయని మధుప్రియ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి తన పాటలతో కాదు, రాజకీయ వ్యాఖ్యలతో చర్చనీయాంశంగా మారారు. జగిత్యాలలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభలో పాల్గొన్న ఆమె మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగిత్యాలలో జరిగిన 'కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ'లో మధుప్రియ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఆమె తన జానపద గీతాలతో ఉర్రూతలూగించారు. ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వాన్ని కీర్తిస్తూ "మళ్లీ బాపు రావాలి.. మళ్లీ కేసీఆర్ పాలన రావాలి" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు సభలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.సభ అనంతరం మీడియాతో మాట్లాడిన మధుప్రియ, "ఎవరు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అంటే ఒక ఎమోషన్. రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను ఎవరూ చెరిపివేయలేరు" అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి కేసీఆర్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. ఇక ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతుల సమస్యలు పెరిగాయి. కూల్చివేతలు ఎక్కువయ్యాయి. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే తెలంగాణ బాగుంది. అందుకే మళ్లీ ఆయనే అధికారంలోకి రావాలి" అని ఆమె అభిప్రాయపడ్డారు. అలాగే "నేను ఎప్పుడూ కేసీఆర్ పక్షమే ఉంటాను. రేవంత్ రెడ్డి అడిగినా కూడా నేను వారి కోసం పాటలు పాడను" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మధుప్రియ ప్రస్థానం విషయానికి వస్తే, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఆమె చిన్న వయసులోనే జానపద గీతాలతో మంచి గుర్తింపు సంపాదించారు. 'ఆడపిల్లనమ్మ నేను ఆడపిల్లనాని' పాటతో తెలుగు రాష్ట్రాల్లో ఓవర్‌నైట్ స్టార్‌గా మారారు. ప్రజాకళాకారుడు గద్దర్‌తో వేదికలు పంచుకోవడం ఆమెకు మరింత గుర్తింపునిచ్చింది. తరువాత సినీరంగంలోకి అడుగుపెట్టి పలు సూపర్ హిట్ పాటలతో తన ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా 'వచ్చిండే' పాటతో ఆమె కెరీర్‌కు కీలక మలుపు వచ్చింది. ఆ తర్వాత అనేక సినిమాల్లో పాటలు పాడుతూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. అలాగే బిగ్ బాస్ సీజన్-1లో పాల్గొని ప్రేక్షకులను అలరించారు. ఇటీవల కాళేశ్వర ఆలయంలో పాట చిత్రీకరణ వివాదంతో కూడా వార్తల్లో నిలిచిన ఆమె, ఇప్పుడు రాజకీయ వ్యాఖ్యలతో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు.

# ఆ వివాదంపై క్లారిటీ ఇచ్చిన సాయి పల్లవి..



తెలుగు, తమిళ సినీ ఇండస్ట్రీల్లో స్టార్ హీరోయిన్‌గా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సాయి పల్లవి ప్రస్తుతం బాలీవుడ్‌లో కూడా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మకమైన రామాయణ సినిమాలో సీత పాత్రలో నటిస్తూ బిజీగా ఉన్న ఆమె, తాజాగా నాలుగేళ్ల క్రితం జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసుకుంటూ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. సాయి పల్లవి మాట్లాడుతూ... సుమారు నాలుగేళ్ల క్రితం తాను ఒక ప్రెస్ మీట్‌లో పాల్గొన్న సందర్భాన్ని వివరించారు. ఆ సమయంలో ఒక రిపోర్టర్ "మీ మలయాళ నటీనటులు తమిళం ఇంతబాగా ఎలా మాట్లాడతారు?" అని ప్రశ్నించారని చెప్పారు. దానికి తాను "నేను తమిళ అమ్మాయిని, మలయాళీని కాదు" అని నిజం చెప్పానని తెలిపారు. అయితే ఆ సమాధానం తర్వాత పరిస్థితులు ఎలా మారాయో చెప్పుకుంటూ సాయి పల్లవి బాధ వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల తర్వాత ఒక పత్రికలో "మలయాళీ అని పిలిచినందుకు సాయి పల్లవికి కోపం వచ్చింది" అనే హెడ్‌లైన్ చూసి తాను షాక్‌కు గురయ్యానన్నారు. తన మాటలను పూర్తిగా తప్పుగా అర్థం చేసుకుని ప్రచారం చేయడం బాధ కలిగించిందని వెల్లడించారు. మరో సందర్భాన్ని కూడా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ఒక మహిళ తనతో మలయాళంలో మాట్లాడిన తర్వాత మీకు కోపం వస్తుందేమో" అని చెప్పడంతో తాను ఆశ్చర్యపోయానన్నారు. వెంటనే "నాకు అలాంటి భావం ఎప్పుడూ లేదు అని చెప్పినా, ఆమె నమ్మలేదని తెలిపారు. ఈ సంఘటనలు తనను చాలా బాధపెట్టాయని, తాను చెప్పని విషయాలు తనపై మోపడం సరైంది కాదని అన్నారు. భాషల విషయానికి వస్తే తాను ఎప్పుడూ ఎలాంటి బేధాలు చూపనని సాయి పల్లవి స్పష్టం చేశారు. నా మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పాను. దానిని తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను ఎప్పుడూ ఏ భాషనూ చిన్నచూపు చూడను అని క్లారిటీ ఇచ్చారు. అలాగే తాను తమిళనాడులోని కోయంబత్తూరులో పుట్టి పెరిగిన విషయాన్ని గుర్తు చేశారు. అందుకే తన మాతృభాష తమిళమని చెప్పానని, అంతేకాని ఇతర భాషలను తిరస్కరించే ఉద్దేశం ఎప్పుడూ లేదని తెలిపారు. ప్రస్తుతం సాయి పల్లవి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ఇచ్చిన వివరణతో గతంలో వచ్చిన వివాదానికి పూర్తి స్థాయిలో క్లారిటీ వచ్చిందని అభిమానులు భావిస్తున్నారు.

# నటనలో దిట్ట.. సంస్కారంలో సున్నా

## ప్రకాశ్ రాజ్‌పై నటుడు నాగ మహేశ్ విమర్శనాస్త్రాలు..!

వెండితెరపై నవరసాలను పండించే ప్రకాశ్ రాజ్, నిజ జీవితంలో మాత్రం కేవలం 'విద్వేషం' అనే రసాన్నే నమ్ముకున్నారని నటుడు నాగ మహేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "జస్ట్ ఆస్కింగ్" అంటూ ప్రశ్నించే నెపంతో ఆయన హిందూ ధర్మాన్ని, కోట్లాది మంది ఆరాధ్య దైవమైన శ్రీరాముడిని కించపరచడం హేయమని మండిపడ్డారు. ప్రకాశ్ రాజ్ తన తల్లి నమ్మకాన్ని గౌరవిస్తూ చర్చికి వెళ్లినప్పుడు అందరూ ఆయన్ని సంస్కారవంతుడిగా చూశారని, కానీ అదే వ్యక్తి శ్రీరాముడిని అవహేళన చేసినప్పుడు ఆయనలోని సంకుచిత బుద్ధి బయటపడిందని వ్యాఖ్యానించారు. నాస్తికత్వం అంటే దేవుడిని నమ్మకపోవడం మాత్రమే కానీ... ఇతరుల నమ్మకాలను కించపరచడం కాదని హితవు పలికారు. లక్ష్మణుడిని రాముడు 'లక్కీ' అని పిలుస్తాడని, రావణుడి తోటలో పండ్లు దొంగిలించారని, దానికి శూర్పణఖ జీఎస్టీతో బిల్లు వేసిందంటూ ప్రకాశ్ రాజ్ చేసిన వెకిలి వ్యాఖ్యలు ఆయన ఉన్మాదానికి పరాకాష్ఠ అని ఎండగట్టారు. రాముడు ఉత్తరాది వాడని, రావణుడు దక్షిణాది వాడని ప్రకాశ్ రాజ్ చేస్తున్న ప్రచారం ప్రాంతీయ విద్వేషాలను రగిల్చే కుటిల ప్రయత్నం అని విమర్శించారు. ప్రధాని మోదీ, బీజేపీపై ఉన్న వ్యక్తిగత వ్యతిరేకతను ప్రకాశ్ రాజ్



ఒక మతంపై ద్వేషంగా మార్చుకుంటున్నారని, ఇది ఆయన వినాశనానికే దారితీస్తుందని నాగ మహేశ్ హెచ్చరించారు.

## బాలయ్య సినిమా నుండి నయనతార ఔట్ కాజల్ ఎంట్రీకి రంగం సిద్ధం?

నందమూరి నటసింహం బాలకృష్ణ ప్రస్తుతం తన కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. అఖండ , వీరసింహారెడ్డి , భగవంత్ కేసరి వంటి వరుస విజయాలతో ఆయన స్టార్‌డమ్ మరింత పెరిగింది. ఈ వయసులో కూడా యంగ్ హీరోలకు పోటీగా వరుస సినిమాలను లైన్‌లో పెట్టడం బాలయ్య ప్రత్యేకతగా మారింది. ఇలాంటి సమయంలోనే మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో బాలకృష్ణ మరోసారి జతకట్టడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన "వీరసింహారెడ్డి" భారీ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే జోష్‌తో NBK 111" పేరుతో మరో ప్రాజెక్ట్ తెరకెక్కుతోంది. ఈచిత్రం పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్. 1960-70ల కాలం లోనిముంబై నేపథ్యంతో పాటు చారిత్రక అంశాలను మేళవిస్తూ దర్శకుడు పవర్‌ఫుల్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు తమన్ మరోసారి బాలయ్య సినిమాకు సంగీతం అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ సినిమాలో హీరోయిన్ ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com

www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com